


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 10, సెప్టెంబర్ 2025 16 పేజీలు


## దేవుళ్ళ వద్ద రాజకీయం చేసిన నాయకులేవరు

# ఎదగలే

## మంత్రి సీతక్క



ఈనెల 13న

## సీఎం పర్యటన

- ప్రపంచం నలుమూలల తెలిసేలా జాతర ఏర్పాట్లు
- ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర
- జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి
- ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటాను : మంత్రి సీతక్క

2లో



మేడారం జాతర అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క ఫోకస్

150 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు

భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించాలన్న మంత్రి సీతక్క

నిర్ణీత సమయంలో మేడారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు

మేడారం జాతరపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : మేడారం మహా జాతర నిర్వహణపై మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. దేశం మొత్తం గర్వించేలా మేడారం జాతర అభివృద్ధి పనులపై అధికారులను అనుక్షణం అప్రమత్తం చేస్తున్నారు.వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. మేడారంలో జరుగునున్న అభివృద్ధిపనులను పరిశీలించడానికి వారంలోగా సీఎం మేడారంలో పర్యటిస్తారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకటి.ఎస్.,ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర లతో కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వివిపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హోటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు.



గోవిందరావుపేట ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీన శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి రేవంత్ రెడ్డి వస్తున్నారని, సీఎం పర్యటన విజయవంతం చేయాలని కార్యకర్తలను మంత్రి సీతక కోరారు. మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదురుగా ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల విశిష్ఠత ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తామని, ఈ నెల 13న మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి, విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లకు

# ఇసుక కష్టాలు..!!

పేరుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.. కానీ జరిగేదంతా కాసులవేట..?

ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా

అధిక ధరలకు సరఫరాచేస్తున్న అక్రమదారులు



2లో

బచ్చన్నపేట, ప్రభాతవార్త : పేరుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా కానీ చేసేదంతా అక్రమ రవాణానే.. అనుమతులు కూడా అలాగే తీసుకుంటారు కానీ.. క్షేత్రస్థాయిలో మాత్రం ఇదంతా కాసుల వేట.. గత పదిరోజులుగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామ శివారులోని కాశీనగర్ వాగు దీనికి వేదిక అవుతోంది.

### ఇందిరమ్మ ఇళ్లకు

# ఇసుక కష్టాలు..!!

- పేరుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.. కానీ జరిగేదంతా కాసులవేట..?
- ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా
- అధిక ధరలకు సరఫరాచేస్తున్న అక్రమదారులు

**బచ్చన్నపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :**

పేరుకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా... కానీ చేసేదంతా అక్రమ రవాణానే.. అనుమతులు కూడా అలాగే తీసుకుంటారు కానీ..... క్షేత్రస్థాయిలో మాత్రం ఇదంతా కాసుల వేట... గత పదిరోజులుగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామశివారులోని కాశీనగర్ వాగు దీనికి వేదిక అవుతోంది.

**ట్రిప్పునకు రూ.4వేల నుంచి రూ.5వేలు..:**

స్థానికంగా ఉన్న కొందరు రెవెన్యూ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులు తీసుకుంటు రోజుకు ఆరు ట్రాక్టర్లకు అనుమతులు పొందుతూ 20కి పైగా ట్రాక్టర్లను పెట్టి ఇసుకను తోడేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ అధికారుల అనుమతుల ప్రకారం రోజుకు 12ట్రాక్టర్ల ఇసుకను మాత్రమే తరలించాలి. కానీ 50 నుంచి 60 ట్రిప్పుల వరకు తరలిస్తున్నారనే సమాచారం. ట్రాక్టర్ దారులు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఒక ట్రిప్పు ఇసుక పంపిణీ చేస్తే, బయట వ్యక్తులకు 5ట్రిప్పులు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు. బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలకు అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని, కాగా, ఒక్కొక్క ట్రిప్పునకు రూ.4వేల నుంచి రూ.5వేలు తీసుకుంటున్నాట్లు తెలిసింది. అనుమతులు ఇవ్వడం వరకే తమ బాధ్యత అన్న విధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తుండగా, ఇచ్చిన అనుమతులకు మేర ఇసుకను తరలిస్తున్నారా? లేదా? అనే విషయాలను మాత్రం వారు గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అనుమతులు ఇచ్చిన సమాచారం పంచాయతీ కార్యదర్శి



వద్ద ఉంటుంది. సిబ్బంది ద్వారా అధికారులు పర్యవేక్షణ చేస్తే అక్రమాలకు తావుండదు. ఇటు మండలాధికా రులు, అటు గ్రామాధికారులు పట్టించుకోక పోవడంతో అక్రమార్కులకు అడ్డు లేకుండా పోయిందని ప్రజలు చర్చించు కుంటున్నారు.

**నిఘా కళ్లు కప్పి..:**

అధికారుల నిఘాను తప్పించుకొని ఇసుక రవాణాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. ఇప్పటికే పలు వాగుల్లోని ఇసుకను తోడేశారు. బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట శివారు కాశీనగర్ వాగు, బచ్చన్నపేట మండలకేంద్రానికి దగ్గరలో ఉన్న పోచన్నపేట శివారు చిన్నవాగు, పెద్ద వాగుల నుంచి కూడా లబ్ధిదారులు ఇసుకను తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. దీనినే కొంతమంది అక్రమార్కులు వరంగా చేసుకుంటున్నారు. అనుమతులు ఉన్నా లేకున్నా దర్జాగా ఇసుకను రవాణా చేస్తున్నారు. పోలీసులు, రెవెన్యూశాఖ అధికారులు పలుచోట్ల ఇసుక ట్రాక్టర్లను జప్తు (సీజ్) చేసినప్పటికీ అక్రమార్కుల తీరు మాత్రం మారడంలేదు.

**పరిశీలించి చర్యలు తీసుకుంటారా...!?**


ఇసుకలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల కారణంగా రహదారులు దెబ్బతింటున్నాయి. పొలానికి వెళ్లే రోడ్లతో పాటు ప్రధాన రహదారులు మరమ్మతులకు వస్తున్నాయి. తరలింపులో ట్రాక్టర్ డ్రైవర్లు పోటీ పడుతుండటంతో వాహనాల స్పీడ్‌కు అంతేలేకుండాపోతోంది. ఇది ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉండడంతో డ్రైవర్ల కుటుంబాలతో పాటు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే అక్రమ ఇసుక తరలింపును నిలిపివేయాలని కోరుతున్నారు.

# ఈనెల 13న సీఎం మేడారం పర్యటన

*ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు*
*ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర*
*జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తాం*
*స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి*
*ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి*
*ప్రతి ఒక కార్యకర్తకు అండగా ఉంటాను : మంత్రి సీతక్క*

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

ఈ నెల 13వ తేదీన శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి రేవంత్ రెడ్డి వస్తున్నారని, సీఎం పర్యటన విజయవంతం చేయాలని కార్యకర్తలను మంత్రి సీతక కోరారు. మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదురుగా ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల విశిష్ఠత ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తామని, ఈ నెల 13న మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి, విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భముగా సీతక్క మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్. పార్టీ పదేండ్లు అధికారంలో ఉండి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తా అని భర్తీ కూడా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే, 53000 ఉద్యోగాలను భర్తీ చేశాం అని, ఇంకా 22000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఐ.టి.డి.ఏ. పరిధి నుండి గిరిజన ప్రాంతాల్లో ఇండ్లు ఎక్కువగా వచ్చేలా మాట్లాడి, 1500 ఇండ్లు అదనంగా ఇవ్వడం జరిగిందని, అలాగే రైతు భరోసాతో సంవత్సరానికి 12000/ రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు సంవత్సరానికి 12000/ రూపాయలు, రేషన్ కార్డులు లేని వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం అని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతంకుడా మంజూరు చేస్తాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. ప్రజల్లోకి కార్యకర్తలు చొచ్చుకొని పోవాలి అని ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నాయకులు అడుగులు వేసి అర్హులైన వారికి ప్రజాపాలన పథకాలు చేరే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల లోపు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అన్నారు. అలాగే రైతు భరోసా ద్వారా ఎకరానికి 12000 రూపాయలు సంవత్సరానికి రైతులకు అందించడం జరిగింది అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా కూడా అందించడం జరిగింది అని, కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. అలాగే రానున్న మేడారం జాతర పనులను పరిశీలించడానికి, మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీర్వాదం కోసం ఈ నెల 13న విచ్చేస్తున్న మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కొందరు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు వారి రాజకీయ లబ్ధి కొరకు శవ రాజకీయాలు చేస్తున్నారని, మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలను అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారని, అలాంటి వారికి ఆ దేవతల శాపాలు తగులుతాయని వాపోయారు. నేను ప్రజాక్షేత్రం నుండి ప్రజా సమస్యపై పోరాడి వచ్చిన వచ్చానని ఆమె అన్నారు. మీ నక్క జిత్తులు, వినయాలు ఇక్కడ పారవని, ములుగు జిల్లా ప్రజలు చైతన్యవంతులు అని, మీరు గత పదేండ్లు అధికారంలో ఉండి ములుగు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమి లేదని, మీరు ఇవ్వాళ నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మీ కుటిల రాజకీయాలను, దీచ రాజకీయాలకు లొంగిపోయే వ్యక్తిని కాదని అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఖ్యాతిని పెంచేలా, ప్రపంచం నలుమూలల మేడారం జాతర విశిష్ఠత తెలిసేలా మేడారం జాతర నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాది రాంరెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# దేవుళ్ళ వద్ద రాజకీయం చేసిన నాయకులేవరు ఎదగలే

## మంత్రి సీతక్క

మేడారం జాతర అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క ఫోకస్
నిర్ణీత సమయంలో మేడారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు
మేడారం జాతరపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి
150 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు
భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించాలన్న మంత్రి సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

మేడారం మహా జాతర నిర్వహణపై మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. దేశం మొత్తం గర్వించేలా మేడారం జాతర అభివృద్ధి పనులపై అధికారులను అనుక్షణం అప్రమత్తం చేస్తున్నారు. వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. మేడారంలో జరుగునున్న అభివృద్ధిపనులను పరిశీలించడానికి వారంలోగా సీఎం మేడారంలో పర్యటిస్తారని మంత్రి సీతక్క తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం మేడారం గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకటి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర లతో కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న విఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హోటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మేడారంలోని ఐటీడీఏ సమావేశపు హాల్లో అమ్మవార్ల పూజారులు, అన్ని శాఖల అధికారులతో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, కేటాయించిన నిధులతో ఆయా శాఖల అధికారులు 100 రోజుల నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గద్దెల ప్రాంతంలో ఆదివాసి సాంప్రదాయాలకు అనుగుణంగా, పూజారుల మనోభావాలు దెబ్బ తినకుండా వారి సూచనలు మేరకు నూతన హంగులతో శ్వాశతంగా నిలిచిపోయేలా అభివృద్ధిపనులు చేయాలని, మేడారం గ్రామస్తులు పూజార్ల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పండుగనే కాకుండా మరో కుంభమేళా తరహాలో జరగనున్న జాతరకు సామాన్య పౌరుని నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి లాంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిఐపి లకు ఇబ్బందులు రాకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈసారి చేపట్టనున్న పనులు శాశ్వతంగా ఉండే విధంగా పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. దేవుళ్ళు కలిగిన ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకుడు ఎదగలేదని, రానున్న మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ప్లేచ్ ఇండియా ఫౌండేషన్ స్థపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఈ శివనాగిరెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈఓ వీరస్వామి, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి

*జనగామ టౌన్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :*

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధ్వర్యంలో ఈ నెల 10(బుధవారం) ఉదయం 10:30గంటలకు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ భవనం)లో నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమశాఖ అధికారి నరసింహారావు మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, రజక కులస్తులు, ఇతర కులసంఘ నాయకులు, జిల్లా అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ప్రకటన ద్వారా కోరారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

*తరిగొప్పుల, సెప్టెంబర్9 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన ఈనాడు రిపోర్టర్ తండ్రి ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆర్ధిక సహాయం అందించారు. కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు పింగిలి జగన్ మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరులింగం, గ్రామధ్యక్షుడు అంకం రాజారామ్, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, నాయకులు చెన్నూరి సంజీవ, బత్తిని సురేందర్, యాటెల్లి ఉప్పలయ్య, కాత టోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రావాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమైనదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. వచ్చే ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తమ ఫలితాల సాధనకై తీసుకోవాల్సిన కార్యాచరణపైన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో మంగళవారం కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యలోనే విద్యార్థులు తమ భవిష్యత్ ఉన్నత విద్యకు, ఉద్యోగాలకు



అవసరమైన ఐచ్ఛిక విషయాలను ఎంచుకుంటారని, తల్లిదండ్రులు కూడా ఈ స్థాయి లో విద్యార్థులపైన ఎక్కువ దృష్టి పెడతారన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అలాగే ఫేస్ రికగ్నైజ్ సిస్టం ద్వారా హాజరుశాతం వందశాతం పూర్తి కావాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా మొదటి, రెండవ సంవత్సరాల వారిగా టీచర్ల కమిటీలుగా ఏర్పడి వచ్చే పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించుటకై తీసుకోవలసిన కార్యాచరణను రూపొందించాలన్నారు. గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా 3వ స్థానంలో నిలిచినందున ఈసారి ప్రయివేట్ స్కూల్‌ల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్‌లు పెరిగాయాన్నారు. ఇదేవిధంగా ఇంటర్ విద్యలో కూడా ఉత్తమ ఫలితాలు రావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మిడియేట్ అధికారి జితేందర్, కేజీవీబీ, మాడల్, అన్నిసంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా రికార్డులను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**నెక్కొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలో జరుగుచున్న యూరియా సరఫరాకు సంబంధించి వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార శాఖ అధికారిని నీరజ మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నెక్కొండ, రెడ్లవాడ లను సందర్శించి, ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్స్, పంటల ఆరోగ్య దీపిక కార్డ్స్ లలో రైతులు కొనుగోలు చేసిన. బస్తాల వివరాలు ను పరిశీలించారు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సరఫరా జరిగిన యూరియా నెక్కొండ మండలంలోనీ గ్రామాలకు చెందిన రైతులు ఉపయోగించాలి ఇతర మండల రైతులకు అమ్మరాదని తేలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడీఏ దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఏ. నాగరాజు , పాక్స్ నెక్కొండ సీఈవో ఎం.సురేష్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయి

**గార్ల, సెప్టెంబర్9, ప్రభాతవార్త:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో సక్రు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నియంతృత్వ పోకడలను అనుసరిస్తూ రాజ్యాంగాన్ని ఖూని చేస్తుందని మండిపడ్డారు. దేశంలోని పన్నుల బారంతో 60లక్షలకు పైగా రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. చత్తీస్‌ఘడ్‌లోని ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీలను, మావోయిస్టులను హతమారుస్తున్నారని ఆరోపించారు. రైతులకు కనీసం మందుబస్తాలు ఇవ్వని ప్రభుత్వం ప్రజలను ఎలా ఉద్ధరిస్తారని, స్వామినాథన్ కమిషన్ అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జడ సత్యనారాయణ, వీరభద్రం, భద్రయ్య, గణేష్, మల్లేష్, మానియా, మనోహరకృష్ణ, బాబురావు, ఐలమ్మ, లక్ష్మి, రాధ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత

**గార్ల, సెప్టెంబర్9, ప్రభాతవార్త:**



మండలంలోని గండితండాకు చెందిన బానోత్ సుమన్ ఇటీవల మరణించగా 2009-10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం క్వింటా బియ్యాని సుమన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం సుమన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భూక్య శివకృష్ణ, బానోత్ నరేష్, కత్తుల నరేష్, అశోక్, గ్రామ పెద్దలు బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

### -నివాళులు అర్పించిన కలెక్టర్

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాళోజీ చేసిన రచనలను కీర్తించారు. నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.అనిల్‌కుమార్, బిసి సంక్షేమ అధికారి నర్సింహస్వామి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## లారీని ఢీకొన్న చేప పిల్లలు సరఫరాచేసే వాహనం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :*

మండలంలోని ఆలింపూర్ గ్రామం శివారులో జనగామ నుండి సిద్దిపేట నేషనల్ హైవే 365బి రోడ్డు మీద ఎలాంటి ఇండికేషన్ ఇవ్వకుండా ఆగిఉన్న



లారీని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బొమ్మడవేని శ్రీనివాస్ రాజమండ్రిలో చేప పిల్లలను కొనుగోలు చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో చేపపిల్లలను సరాఫరా చేసే ఆశోక్ లిలాండ్ వాహనం లారీని ఢీకొని మంటలు చేలారేగాయి. చేపపిల్లల సరాఫరాలో భాగంగా ఆక్సిజన్ సిలిండర్‌తో టాటాఏసి అదుపుతప్పి ఆగిఉన్న లారిని ఢీ కొనడంతో అశోక్ లిలాండ్ వాహనంలో మంటలు వ్యాపించాయి. దీంతో వాహనం నడుపుతున్న డ్రైవర్ శ్రీనివాస్‌తో పాటు మరో ఇద్దరు డ్రైవర్లకు గాయలు అయ్యాయి. సంఘటన స్థలానికి ఎఐ హమీద్ చేరుకొని అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తిసుకొని వచ్చారు.

## అక్కిరెడ్డి శ్రీధర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :*

మండలంలోని పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ మాతృమూర్తి మృతి చెందగా బచ్చన్నపేట మండలకాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి అల్వాల



ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ మహమ్మద్, మసూద్ నల్లగోని బాలకిషన్, జంగిటివిద్యనాథ్, గుర్రం బాలరాజు, చెరుకూరిశీను, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు మహాత్మచారి, నల్ల మహేందర్, దత్రపు నరేష్, బొట్టు గణేష్, బాబు నర్సిరెడ్డి, శివరాములు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

All the CitizensPlease make a note, that **Sri Pogula Jeshrone Abraham S/o Late Jayakar Johnson** has filed a suit for Partition against his agna tes, in the Hanumakonda District court, vide O.S.No:596 of 2025 and the same is pending on the bench of the Honorable IV Addl. Junior Civil Judge at Hanumakonda in resp ect to the property that is mentioned below: The Residential Apa rtm ents vide Flats.no. 103, 201, 202, 301, 402, 503 of JC RESIDENCY NEELADHRI INFRA bea ring GWMC.No. 2-6-1575 (new) situated behind Circuit house, Hanumakonda. It is to make a note that there is a dispute in respect to title of the flats.no's as mentioned above and the same is pending in the court for adjudication as such any transactions in respect to the flats. no's as mentioned above can be declared invalid, subjected to the Final Judgment of the Honorable court.

**ADVOCATE**




## తెలంగాణ భాషను కృషి చేసిన గొప్ప వ్యక్తి కాళోజి

**-కాటారం కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత**

కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కాటారం నందు తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం సందర్భంగా ముందుగా కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి ప్రిన్సిపాల్ చల్ల సునీత పూలమాలను అలంకరించి గౌరవ వందనం సమర్పించారు. విద్యార్థినీలు తెలంగాణ భాష గొప్పదనం వివరించేలా చక్కని పాటలు నృత్య రూపకాలు ఉపన్యాసాలు ప్రదర్శించడం జరిగింది. తెలుగు భాషలోనే మాట్లాడాలి అనే అంశంలో భాగంగా వివిధ ఐచ్చిక అంశాలపై విద్యార్థినీలు, ఉపాధ్యాయులు సరదాగా ఆటవిడుపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కాళోజీ నారాయణరావు జీవిత విశేషాలను స్మరిస్తూ తెలంగాణ భాషను బ్రతికించుకొనుటకు ఆయన చేసిన కృషిని కొనియాడుతూ, తెలుగు భాషాభిమాని అయిన ప్రిన్సిపాల్ చల్ల సునీత, తెలుగు అధ్యాపకురాలు పాడి కవిత, సరితలు ఉపన్యసించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, కవిత, సరిత, విజయ, శ్రీలత, నళిని, రాజమణి, స్వప్న, మౌనిక, సుజాత, శిరీష, మణిమాల, అరుణ, రాజమణి, సుజాత, రాజేశ్వరి, లక్ష్మి ్ర, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**-చైర్మన్‌గా వేముల మధూకర్ గౌడ్**

మహముత్తారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలకేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో గౌడ కులస్థులందరూ మంగళవారం సమావేశం నిర్వహించుకున్నారు. సమావేశంలో ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా వేముల మధూకర్ గౌడ్, వైస్ చైర్మన్‌గా శ్రీపతి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ముక్కెర శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా మారగోని రాజేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా వేముల వెంకటేష్ గౌడ్, కమిటీ సభ్యులుగా దూలం సుధాకర్ గౌడ్, వేముల శ్రీనివాస్ గౌడ్, దాసరి విష్ణు గౌడ్, ముక్కెర దేవేందర్ గౌడ్, కోడూరి నాగరాజు గౌడ్, గజ్జల హరీష్ గౌడ్, చీటూరి కౌశిక్ గౌడ్, బండి వెంకటేష్ గౌడ్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నూతనంగా నియామకమైన కమిటీ సభ్యులను గౌడ కులస్థులందరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# మూగజీవాలు ఆరోగ్యంగా ఉంటేనే రైతులు లాభాలు ఆర్జిస్తారు

**-మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య**

**-మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం**

కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త





మూగజీవాలు ఆరోగ్యంగా ఉంటేనే రైతులు వ్యవసాయంలో లాభాలు ఆర్జిస్తారని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మండలకేంద్రంలో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ ంో గా ల తో , అంటువ్యాధులతో ఉన్న ఆవులకు, ఎద్దులకు టీకాలు మందు లు వేయించా రు. వ్యవసా య మార్కెట్ కమిటీ ఆధ్వర్య ంలో నాలుగు మండలాల రైతుల సంక్షేమానికి ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చైర్‌ఫర్సన్ పేర్కొన్నారు. వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి డైరెక్టర్లు తిరుపతిరావు, శ్రీనివాసరావు, రామకృష్ణ ,రమేష్, సింగల్ విండో డైరెక్టర్ల సంఘం అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు జియ్యారి మల్లయ్య, బొక్కల పోశిరెడ్డి, సారయ్య, సెక్రటరీ లా షరీఫ్, పశువైద్యాధికారి జి.రమేష్, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**ఎస్సై శ్రావణ్ కుమార్**

**కైలాపూర్ శిగరంలో రక్తదానం చేసిన ఎస్ఐ**

చిట్యాల, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త :



రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానంనకు ముందుకు రావాలని ఎస్సై శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. మండలం లోని కైలాపూర్ గ్రామానికి చెందిన క్రీ.శే.సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మృతుడి జన్మదినాన్ని పురస్కరించుకొని ఖికైలాపూర్ మిత్ర బృందంఖి ఆధ్వర్యంలో, ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో పాఠశాల ఆవరణలో రక్తదాన శిబిరాన్నీ ఏర్పాటు చేశారు.అతిథిగా ఎస్సై శ్రావణ్ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా రక్తదాతగా నిలిచి యువకులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. రక్తదానం ఓ జీవితాన్ని కాపాడే పుణ్య కార్యం అన్నారు. ఆపద కాలంలో దాతలు ఇచ్చినటువంటి రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తం లేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదాన శిబిరాలు ఒక వరం లాంటివన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలుగా నిలిచిన 30 యువకులు, పోలీస్ కానిస్టేబుళ్లను, ఇంత మంచి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను ఎస్సై అభినందించారు. ఆహ్వాన మేరకు రక్తదాన శిబిరంలో భాగస్వాములైన ప్రతి ఒక్క మిత్రునికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మధువంశీకృష్ణ, నాయకులు పువ్వాటి వెంకన్న, చింతల సుమన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అక్షయ్, స్టాఫ్ నర్స్ సౌజన్య, రాజ్ కుమార్, ఆకాష్, ల్యాబ్ టెక్నీషియన్స్ శ్రీకాంత్, సంధ్య, సంతోష్, రాజేందర్ నిర్వాహకులు చింతల మహేందర్, సకినాల రాకేష్, వేముల రాజు, వేముల హరీష్, బోయినీ అజయ్, బుదారపు రవీందర్, చింతల తిరుపతి, సకినాల కిరణ్, ప్రభాకర్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మోరంచ మాటు మోటార్ స్విచ్ ఆన్ చేసిన ఎమ్మెల్యే**

**మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు**

ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్ యమని మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. గణపురం మండల కేంద్రంలో చర్లపల్లి చింతల నుండి లద్దబండ వాగు వరకు రూ.130 లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు బీసీ కాలనీ బుద్ధారం నుండి చెంచు కాలనీ మీదుగా రామాంజపూర్ వరకు రూ.400 లక్షలు. గణపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి లద్ద గొండ వాగు వరకు రూ.20 లక్షలు, కోటగుళ్ల నుండి మామిండ్ల పంపు వరకు రూ.50 లక్షలు. కోటగుళ్ల నుండి స్మశాన వాటిక వరకు రూ.250 లక్షలు, చెల్పూర్ లోనిపంచాయతీరాజ్ రోడ్డు నుండి చెల్పూర్ మాటు వరకు రూ.100 లక్షలు, పిడబ్ల్యుడి రోడ్డు కుందయ్యపల్లి నుండి చెల్పూర్ వరకు రూ.100 లక్షలు, రవి నగర్ నుండి టేకులపాడు వరకు రూ.100 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా చెల్పూర్ గ్రామ శివారు మాటు వద్ద రూ.27.5 లక్షలతో ఏర్పాటు చేసిన మోటారును స్విచ్చాన్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపురం గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

గణపురం గ్రంథాలయానికి ఉపాధ్యాయులు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి రూ. 3 వేల విలువైన వివిధ రకాల పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథ పాలకులు మురళి అనిత కి అంద చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే లక్ష్ మ్రణ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని స్వాతంత్రోధ్యమం లో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిది అని అన్నారు ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి గతంలో కరకపల్లి పాఠశాలలో అనేక ఏళ్లు పనిచేశారని గణపురం గ్రంథాలయం మీద ఉన్న అభిమానం తో స్వంతంగ పుస్తకాలు కొనుగోలు చేసి అందించడం అభినందనీయం అన్నారు ప్రతీ ఒక్కరు గ్రంథాలయం కు వచ్చి పుస్తకాలు చదివి ఉత్తమ పాఠకులుగా ఎదగాలని అన్నారు. ఉపాధ్యాయ మిత్రులు సామంతుల వీరన్న పాకాల శ్రీనివాస్ రెడ్డి అనిల్ కుమార్ నల్ల శ్రీధర్ రెడ్డి వెంగళ శ్యామ్ కుమార్ గురు తేజ యుగంధర్ లు పాల్గొన్నారు.

## పలు కేసుల్లో నిందితుడు నిరంజన్ పై పీడి యాక్ట్ నమోదు

ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




పలు కేసుల్లో నిందితుడు నిరంజన్ పై పీడి యాక్ట్ నమోదు చేసినట్లు గణపురం సిఐ కరుణాకర్ రావు తెలిపారుజిల్లా ఎస్పీ , కిరణ్ ఖరే, డి.ఎస్.పి సంపత్ రావుల ఆదేశాలతో, గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో సుమారు 20కి పైగా కేసుల్లో నిందితుడైన గారు పలు దొంగతనం కేసులలో నిందితుడైన భూపాలపల్లి మండలం జంగేడు గ్రామానికి చెందిన దురిశెట్టి నిరంజన్ పై 2025 సెప్టెంబర్ 08 న ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) చట్టం అమలు చేశారుఅతని పై పలు పోలీస్ స్టేషన్ లలో దొంగతనం కేసుల నమోదు అయ్యాయని. ఒక్క భూపాలపల్లి జిల్లా లోనే దాదాపు 20 కి పైగా కేసులు ఉన్నాయని, పై వ్యక్తి చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో నిమగ్నమై, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ పోలీసుల హెచ్చరికలు చేసినప్పటికీ, తన దుర్వసనాలను కొనసాగించాడనిజిల్లా పోలీసులు ఆయనపై ఉన్న రికార్డులు, నేరప్రవర్తనను సమగ్రంగా పరిశీలించి, ప్రజా శాంతి పరిరక్షణ కోసం ప్రివెంటివ్ డిటెన్షన్ (పిడి) చట్టం కింద అదుపులోకి తీసుకున్నారని ప్రస్తుతం ఆయన్ని చర్లపల్లి జైలు లో నిర్బంధించారనిజిల్లా ప్రజలకు శాంతి, భద్రత కల్పించడం మా బాధ్యతని. ఇటువంటి అలవాట్లు ఉన్న నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగిస్తామని సిఐ కరుణాకర్ రావు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు రామకృష్ణకు సన్మానం

దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని స్వామిరావుపల్లె ప్రాథమిక పాఠశాలలో రామకృష్ణ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో రామకృష్ణను మెమొంటో, శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసిన వారిని ఎప్పుడు మరిచిపోరన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరన్నారు. పాఠశాలను బలోపేతం చేసి సంఖ్యను పెంచిన ఉపాధ్యాయుడిని ఎన్నడు మదిలో ఉంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, భద్రమ్మ, జ్యోతిలక్ష్మి, డిఆర్పి రఘుపతి, ఉపాధ్యాయులు నాంపెల్లి రాజయ్య, వెంకటేశ్వర్లు, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, దివ్య, సిఆర్పిలు శోభన్, అరుణ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశవాణి వరంగల్ రేడియో స్టేషన్‌లో తొగర్రాయి విద్యార్థులు

దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని తొగర్రాయి హైస్కూల్ విద్యార్థులు ఆకాశవాణి వరంగల్ రేడియో స్టేషన్‌లో కదంబ కార్యక్రమంలో మంగళవారం వర్షిణి, తేజశ్రీ, మనోజ్ఞ, లాస్య, కరుణశ్రీ, అక్షిత, జ్యోతి, నిఖిత, విజ్ఞత విద్యార్థులు పాల్గొని కవిత కథలు, కవితలు, పాటలు, ఆటలు, వ్యాసాలు వినిపించి పలువురిని అబ్బురపరిచారు. కదంబ కార్యక్రమానికి యాంకర్‌గా సమన్విత వ్యవహించారు. ఉపాధ్యాయుడు గైడ్‌గా, చిలువేరు శ్రీనివాస్‌లు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రజిని, రఘు, మంజుల, స్వప్న, వేణుగోపాల్ అభినందించారు.

# మద్ది మేడారం జాతర పూజారి అనారోగ్యంతో మృతి

-మండలంలోని విషాద ఛాయలు

నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గుండ్లపాడు గ్రామ శివారు గాంధీ నగర్ గ్రామానికి చెందిన మద్ది మేడారం జాతర ప్రధాన పూజారి దురిశెట్టి సమ్మయ్య (80)అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో మండలంలోని అన్ని గ్రామాలలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. నాగరాజుపల్లి శివారు మద్ది మేడారం జాతరను గత 45 సంవత్సరాలుగా నిర్వహిస్తూ వనదేవతలైన సమ్మక్క సారక్కలకు ప్రత్యేక



పూజలు కొనసాగిస్తూ ప్రజల నోట్లో నాలుక లాగా ఉండేవాడని పలువురు గుర్తు చేశారు. మద్ది మేడారం జాతర అభివృద్ధి కోసం సంబంధిత కార్యాలయం చుట్టూ తరచూ తిరుగుతూ జాతరకే ఒక రూపాన్ని తీసుకువచ్చిన



మహనీయుడని పలువురు గుర్తు చేశారు సమ్మక్క తల్లిని గద్దకు తీసుకువచ్చేందుకు ముఖ్య భూమిక పోషించేవాడని ఆ మద్ది మేడారం పూజారి మరణం తీరనిలోటని పలువురు కన్నీటి పారింతమయ్యారు. మద్ది మేడారం జాతరనే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న దురిశెట్టి సమ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడంతోపాటు జాతర అభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రజలు కోరారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం పిఆర్టియు టీఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి అనురాధ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలపై నా గొడవ ద్వారా ప్రజలను అవగాహన కల్పిస్తూ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి లాగా పనిచేసిన ప్రజా కవి కాళోజీ జీవితం అందరికీ ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు. ప్రాంతీయ ఇతరుడు తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేస్తే ప్రాంతం దాటేదాకా తరిమికొట్టాలని అదేవిధంగా తెలంగాణ ప్రాంతం వాడు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తే మన ప్రాంతంలోనే పాతిపెట్టాలని అన్న ఆ మహనుభావుడు కాళోజీ మాటలను గుర్తుంచుకొని తెలంగాణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని వారు కోరారు. ముందుగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం తోపాటు



తెలంగాణ ఉద్యమంలో కాళోజీ ప్రజలకు అవగాహన కల్పించిన విషయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఉడుత రాజేందర్ బానోతు కృష్ణ స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు అంబి వసంత అసోసియేటెడ్ అధ్యక్షులు శ్రీధర్ బాబు సతీష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురం బద్రీనాథ్. రామస్వామి.రాష్ట్ర కార్యదర్శి సతీష్.జిల్లా కార్యదర్శి శనిగరం శ్రీనివాస్.మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు.సీనియర్ ఉపాధ్యాయులు రామ్మూర్తి. లింగమూర్తి.రాము.ప్రశాంత్. శ్రీనివాస్.రాజు, శ్రీదేవి.శారద. స్వరాజ్యం .సంధ్యారాణి.అనిత. మనోజ.తదితరులు పాల్గొన్నారు.. మండలంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. అక్షర రూపం దాల్చిన ఒక సిరా చుక్క మెదళ్ళకు కదలిక అవుతుందని కాళోజీ నారాయణరావు పలుకులు విద్యార్థులకు వివరించారు. 1914లో కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో ఒక మారుమూల గ్రామంలో జన్మించిన కాళోజీ తెలంగాణ రాష్ట్రంలో పలు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించి ఎన్నో కథనాలకు కథానాయకుడిగా నా గొడవ వంటి కథనాలతో తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును కళ్ళకు కట్టినట్లుగా చూపించిన మహనీయుడని గుర్తు చేశారు. భవిష్యత్తును కళ్లకు కట్టినట్టుగా చూపించి ఎందరో తన మాటల తూటాలతో ఎంతోమంది ఉద్యమకారులను తయారు చేసిన ఘనత కాళోజీకే దక్కుతుందన్నారు. ఇలాంటి తెలంగాణ రాష్ట్రంలో మనం పుట్టినందుకు గర్వపడాలన్నారు. పుట్టుక నాది చావు నీది కాదు అనే మాటను తరచూ కాళోజీ మాట్లాడే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది. వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ ఉపాధ్యాయున్ని వెంటనే నియమించాలి: టిడివివి

నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్రాన్ని బోధించే ఉపాధ్యాయుని వెంటనే నియమించాలని కోరుతూ మండల విద్యాధికారి అనురాధకు మంగళవారం తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ మండలంలోని రంగాపురం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం జూన్ 12 నుండి ఇప్పటివరకు విద్యార్థులకు బోధించే సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు లేకపోవడం బాధాకరమని దీంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సెకండరీ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. జూన్ నెల నుండి నేటి వరకు 5 నెలల గా సిలబస్



పూర్తి కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత విద్యాశాఖ జిల్లా అధికారులు వెంటనే చొరవ చూపి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయుని వెంటనే నియమించాలని కోరుతూ మండల విద్యాధికారి అనురాధ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి ధారా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు అత్యంత ప్రాధాన్యత : మంత్రి సీతక్క.

**గ్రామీణ ప్రాంతాలకు,జిల్లా కేంద్రంలో ప్రతి గల్లిలో రోడ్డు నిర్మాణ పనులు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 నుండి మదనపల్లి క్రాస్ రోడ్డు వరకు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లా మండల కేంద్రాలలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్నదని మంత్రి అన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయడమే కాకుండా ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని వివరించారు.ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే



రహదారులను విస్తరించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.బతుకమ్మ పండుగ వరకు రోడ్డు పనులను, నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్,పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# కాళోజి నారాయణ ఆశయాలను కొనసాగించాలి.

**సంపత్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** కాళోజి నారాయణ జయంతి సంద



ర్భంగా ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు కాళోజి



నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ.. కాళోజి నారాయణ తెలుగు సాహిత్యంలో, ప్రజా ఉద్యమాలలో చేసిన కృషి విశేషమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మహేష్ బాబు, ఇతర సిబ్బంది పాల్గొని కాళోజి నారాయణ కి ఘన నివాళులు అర్పించారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**మంత్రి సీతక్క.**

**వీహబ్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా పరిశ్రామికవేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం" పైన అవగాహన కార్యక్రమం.**

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఔత్సాహిక మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి పాల్గొన్నారు.వీ హబ్ ఉమెన్ ఆధ్వర్యంలో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళా పరిశ్రామిక వేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ "మహిళలను ఆర్థికంగా బలోపే చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళాశక్తి లో భాగంగా ఎన్నో



ప్రోత్సాహకాలు ఇస్తోందన్నారు. దానిలో భాగంగానే వీ హబ్ మహిళలను వ్యాపారం వేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు.వీ హబ్ ఇంప్లిమెంట్ చేస్తున్న రామ్ ప్రోగ్రాం ను సద్వినియోగం చేసుకొని మహిళలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,వీ హబ్ సిఈఓ సీత పళ్ళచోళ్ళ, అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు.వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈ లకు బిజినెస్ యక్షలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని వీ హబ్ సిఈఓ సీత పళ్ళచోళ్ళ తెలిపారు. దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు వ్యాపార నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ , డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ ,మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ సోషల్ ఇంపాక్ట్, ఎంట్రప్రెన్యూషిప్ విభాగం డైరెక్టర్ జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ,డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్దర్, గురు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, మునీష్, సౌమ్య, జీ.ఎం. ఇండస్ట్రీస్ సిద్దార్థ రెడ్డి, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిపిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కాళోజి జయంతి వేడుకలు

**మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ**

**వెంకటాపురం,ప్రభాత వార్త** వెంకటాపురం మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం మాట్లాడారు. కాళోజి జీవిత చరిత్ర నేడు విద్యార్థులకు ఆదర్శంగా తీసుకోవాలంన్నారు. తెలంగాణ ప్రసిద్ధ కవులలో కాళోజి ఒకరన్నారు. నా గొడవ తదితర రచనలతో తెలంగాణ ప్రజలను జాగృతం చేశారన్నారు .తెలంగాణ భాష పై ఎనలేని ప్రావీణ్యం ఉన్న కవిగా కాళోజి నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మండలంలో కాళోజి జయంతి వేడుకలు

**మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ**



**వెంకటాపురం,ప్రభాత వార్త** వెంకటాపురం మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం మాట్లాడారు. కాళోజి జీవిత చరిత్ర నేడు విద్యార్థులకు ఆదర్శంగా తీసుకోవాలంన్నారు. తెలంగాణ ప్రసిద్ధ కవులలో కాళోజి ఒకరన్నారు. నా గొడవ తదితర రచనలతో తెలంగాణ ప్రజలను జాగృతం చేశారన్నారు .తెలంగాణ భాష పై ఎనలేని ప్రావీణ్యం ఉన్న కవిగా కాళోజి నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూత

**వెంకటాపురం,ప్రభాతవార్త**



వెంకటాపురం(నూగూరు) మండలం వీరభద్రవరం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు బిసి సంక్షేమ సంఘం నాయకులు ఆర్థిక చేయూతన అందించారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మంచర్ల నాగేశ్వరరావు మాట్లాడారు. లక్ష్మయ్య, స్వరూప ,గౌర మ్మ కుటుంబాలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉన్నారన్నారు .వారికి సరైన ఇల్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు .వారి ఆర్థిక ఆరోగ్య పరిస్థితి చాలా బాధాకరంగా ఉందన్నారు .మండల నాయకులు బట్ట నాగేంద్ర మాట్లాడుతూ ఆ కుటుంబాలకు అండగా వుంటామన్నారు. తక్షణమే బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబాలకు 11,500 రూపాయలు 75 కేజీల రైస్ బ్యాగు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యూత్ సభ్యులు సుధాకర్, బంధ రాము, రమేష్ ,ప్రసాద్ ,రాంబాబు , వెంకటేశ్వర్లు ,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మత్స్యకార మహిళలకు మొబైల్ ఫిష్ ఔట్లెట్లు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో మంగళవారం మహిళా శక్తి పథకం ద్వారా మత్స్యశాఖ వారి ఆర్థిక సహాయముతో రెండు మొబైల్ ఫిష్ ఔట్లెట్ లు ఇద్దరు మత్స్యకార మహిళలు ఈక.పద్మ,కట్ల.శిరీష లకు గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఒక్కొక్క మొబైల్ ఫిష్ ఔట్లెట్ ఖరీదు 10 లక్షల రూపాయలు, ఇద్దరు మహిళలకు 60!! సబ్సిడీ తో వాహనాలు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమము అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు,జిల్లా మత్స్యశాఖ అధికారి టి. సల్మాన్ రాజు, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, లబ్ధిదారులు,మత్స్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతర రెండో పంటకు నష్ట పరిహారం ఇవ్వాలి

మంత్రి సీతక్కకి వినతి పత్రం ఇచ్చిన రైతులు.
సానుకూలంగా స్పందించిన మంత్రి.
రైతులకు నష్ట పరిహారం కోసం కలెక్టర్ కు ఆదేశాలు.
మంత్రి స్పందన పై హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త.** మేడారం మహా జాతర నిర్వహణలో రెండో పంట సాగు చేయకుండా నష్టపోతున్న రైతులు తమకు నష్టపరిహారం చెల్లించాలని మంత్రి సీతక్కకి వినతి పత్రం అందజేశారు.మేడారం ఐటీడీఏ విడిది గృహంలో మంగళవారం రైతు సహకార సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు అనంత రెడ్డి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క కి మేడారం జాతర సమయంలో మేడారం, రెడ్డి గూడెం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, నార్లపూర్, వెంగ్లాపూర్ గ్రామాలలో రెండో పంట నష్టపరిహారం జరుగుతున్న విషయంపై మంత్రికి వివరిస్తూ, పంట నష్టపరిహారం ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చారు. మహా కుంభమేళాను తలదన్నే మేడారం జాతర సమయంలో భక్తుల వాహనాలు నిలుపుదల చేసే ప్రాంగణం కోసం వేయి మంది రైతుల భూములు సుమారుగా 1500 వందల ఎకరాలలో పంట సాగు చేయకుండా నష్ట పోతున్నట్లు మంత్రికి తెలిపారు. ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే నష్ట పరిహారం కోసం సర్వేచేసి, పంట వేయకుండా నష్టపోతున్న రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను, ములుగు ఆర్డీవో, తాడ్వాయి తహసీల్దార్ లను ఆదేశించారు. అనంతరం రైతు సొసైటీ అధ్యక్షులు పులి సంపత్ గౌడ్, అనంతరెడ్డి లు మాట్లాడుతూ కొంతమంది బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు రైతు పేరుతో రాజకీయం చేస్తూ గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏం చేయకుండా ఇప్పుడు స్థానిక సంస్థల, సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయని, ఈ క్రమంలో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ జడ్పీ ఛైర్పర్సన్, మంత్రులుగా ఈ ప్రాంతం వాళ్ళు ఉండి ఏం చేసారో ప్రజలు గమనించాలని,కేంద్రంలో 11 సంవత్సరం ల నుండి అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు ఏం చేస్తున్నారో చెప్పాలని, ఈ సారి జాతర కు చరిత్ర లో ఊహించని స్థాయిలో మేడారం మాస్టర్ ప్లాన్ 236.2 కోట్ల రూపాయలు మంత్రి సీతక్క మంజూరు చేస్తే అది ఓర్వలేక జాతర ప్రాచుర్యం దెబ్బతినేలా వ్యవహరిస్తున్న నాయకుల విధానం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ వచ్చాక అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ ప్రభుత్వం మేడారం ప్రాంతంకు వాళ్ళు చేసింది శూన్యమని,దేవుళ్ళ పేరుతో రాజకీయం చేసే వాళ్ళు చరిత్రలో కనుమరుగైనట్లు ఉందని, గుడి అభివృద్ధి వేరు, రైతులకు నష్టపరిహారం విషయం వేరు అని రైతు పేరుతో రాజకీయం చేసేవాళ్ళు మంత్రి కి లేదా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వకుండా స్థానిక ఎన్నికలలో ప్రచారంలా రాజకీయం చేయడం సిగ్గు చేటని మంత్రి సీతక్క ని బద్నామ్ చేయాలని చూస్తే ఊరుకోమన్నారు. గత ప్రభుత్వంలో బాబు రెడ్డి కి సంబందించిన భూమి ప్రభుత్వం బలవంతంగా గుంజుకొని ఎలాంటి నష్టపరిహారం ఇవ్వనప్పుడు ఏం చేసారో చెప్పాలన్నారు. రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. దసర పండుగ తర్వాత మంత్రి సీతక్క, కలెక్టర్ ఆధ్వర్యంలో జాతరకు నష్ట పోతున్న రైతులు అందరితో సమావేశం పెడుతున్నట్లు తెలిపారు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ మాట్లాడుతూ 20 సంవత్సరం నుండి ఉన్న మా ప్రాంతం రైతుల సమస్య ను అడిగిన వెంటనే పరిష్కారం చూపిన మంత్రి సీతక్కకి ఈ ప్రాంతం రైతలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముజాపర్, పీరీల వెంకన్న, జంగా వెంకటేష్,చెర్ప వీరమోహన్ రావు, రాజయ్య, బాపురెడ్డి పోడెం బాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వలన నష్టపోయిన గ్రామాలకు నిత్యవసర సరుకుల పంపిణీ

యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సేవా సంస్థల ద్వారా (495) కుటుంబాలకు సహాయం.
సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయం మంత్రి సీతక్క



గోవిందరావుపేట ప్రభాతవార్త గత 20 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన (495) కుటుంబాలకు యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ లో భాగంగా గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టు నగర్ లో పలు గ్రామాల లోని (149 ) కుటుంబాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, స్వచ్ఛంద సేవా సంస్థ యునైటెడ్ వే ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి బియ్యం, పప్పులు, నూనె, గోధుమ పిండి, సబ్బులు తదితర నిత్యావసర సరుకులను అంద చేయడం జరుగుతుందని తెలిపారు. బాధిత కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయాన్ని అందించడం మూసుకొచ్చారని అన్నారు. ప్రతి సంవత్సరం భారీ వర్షాల వలన పలు గ్రామాల్లో ప్రజలు నష్టపోతుంటారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు ముందుకు రావడంఅభినందనీయమని, ఏ ఒక్క కుటుంబం ఆహారం లేక ఇబ్బందులు పడకుండా నిత్యవసర సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు కూడా అవసరమైన సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

పసర ఎస్ ఐ ఏ కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని వివాదాలు అనేవి పెంచు కోవాలను కుంటే జీవితకాలం కొనసాగు తాయని, ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే సమస్య లను పరిష్కరించు కోవచ్చని ఎస్.ఐ అన్నారు. ఈనెల ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ 13092025వ తారీఖు వరకు జె.ఎఫ్.సి. ఎం. ములుగు కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్" ఉందని అన్నారు. ఈ సందర్భంగాఎస్. ఐ. మాట్లాడుతూ, ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్ర మైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేసు కోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు,కొట్టుకున్న కేసులుచీటింగ్, కేసులకు సంబంధించిన కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగ తనం కేసులు, ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి.ఈ జాతీయ లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని, దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తు లు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని జె. ఎఫ్. సి.ఎం. ములుగు కోర్ట్ కు తీసుకొని వెళ్లాలని,పసర ఎస్. ఐ.కమలాకర్ తెలిపారు

# ప్రజా కవి కాళోజి ఆశయాలను కొనసాగించాలి

**ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 9:** ప్రజా కవి కాలోజి నారాయణరావు ఆశయాలను కొన సాగించాలని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పోచం అన్నారు. స్థానిక ఐ. టి. డి. ఏ కార్యాలయంలో మంగళ వారం కాళోజి నారాయణ రావు జయంతి సందర్భం ఆయన చిత్రపటానికిపూల మాల లువేసి ఘన నివాళులు అర్పించారుఈ కార్యక్రమం లో. ఎస్ ఓ సురేష్ బాబు , మేనేజర్ శ్రీనివాస్, కిషోర్ కుమార్ డిప్యూటీ తాహసీల్దార్, శివ ప్రసాద్ డి ఏ ఓ మరియు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.






# కళా ఉత్సవ్ లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 9:



స్థానిక జడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం పాఠశాలలో కళా ఉత్సవ్ 2025 సందర్బంగా పోటీలు నిర్వహించడం జరిగిందనీ ,ఈ పోటీలలో వివిధ విభాగాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు తెలిపారు .సింగింగ్ సోలో విభాగం లో ప్రధమ బహుమతి కె.అయితమ్మ 9 వ తరగతి ఏ హెచ్ ఎస్ గర్ల్స్ ఏ. కె ఘనపూర్, డాన్స్ సోలో క్లాసికల్ లో ప్రధమ కె. రమ్య శ్రీ జెడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం, ఫోక్ డాన్స్ గ్రూప్ ప్రధమ జెడ్పి హెచ్ ఎస్ రామన్నగూడెం, డ్రాయింగ్ 2డి సోలో ప్రధమ ఏ. సమీరా 9 వ తరగతి ఏ హెచ్ ఎస్ గర్ల్స్ ఏ కె ఘనపూర్ విద్యార్థులు జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కి ఎంపికైనారు, ఈ కార్యక్రమం లో న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు రంజిత్ కుమార్, సారంగం లు వ్యవ హారించారనీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లయ్య విద్యార్థు లను అభినందించి , జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్లహర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో, కోడి. వెంకట్, పద్మశ్రీ, రవి, సూర్య లు , పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి

ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 9:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు మంగళవారం కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్,డి. నవీన్ అధ్యక్షత వహించి కాళోజీ చిత్రపటానికి పూలమాల ధారణ చేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాళోజి జీవిత విశేషాలు విద్యార్థులకు వివరించారు. తెలుగు విభాగ అధిపతి కె. సంపత్ మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష, తెలంగాణ అస్తిత్వం కోసం కృషి చేసిన మహానుభావుడు కాళోజి అని కొనియాడారు. కాళోజి కొన్ని కవితలను విద్యార్థులకు వినిపించారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సి హెచ్. వెంకటయ్య మాట్లాడుతూ కాళోజి నా గొడవ సంపుటి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి సహకారంతో"ప్రస్తుతం మనం అనుసరించే నడవడిక మన భవిష్యత్తును నిర్దేశిస్తుంది అనే అంశం పై వ్యాసరచన పోటీని తెలుగు , ఆంగ్లంలో విద్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్, పి. జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, రమేష్, జీవవేణి, రాజశేఖర్, శ్రీధర్, భావన, భాస్కర్, భారతి, శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా కాళోజి జయంతి

సెప్టెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.మంగళవారం ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా వరంగల్ రీజనల్ మేనేజర్ కార్యాలయం నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆయన జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ డి విజయభాను కార్యాలయంలోని ఆఫీసర్లు సిబ్బంది మాట్లాడుతూ కాళోజి నారాయణ రావు రచనలు, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గురించి కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను తో



పాటు, కేశరాజు భాను కిరణ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్), ఏ. రవీందర్ ఏవో, డి. సైదులు పిఓ, రవీందర్ సింగ్ ఈ ఈ, ఆంజనేయులు డిప్యూటీ ఈ ఈ, రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి

ధర్మసాగర్ సెప్టెంబరు 9 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సెప్టెంబర్ 9 న ప్రముఖ కవి రచయిత స్వాతంత్ర్య సమరయోధుడు ప్రజా కవి కాళోజి నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ధర్మసాగర్ మండల తహసిల్దార్ జి సదానందం ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కాళోజి స్వాతంత్ర్య సమరంలో చురుకైన పాత్ర పోషించి జైలు శిక్షలు అనుభవించారని ఆయన కవిత్వం సామాన్య ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుందనీ భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో కాళోజీ నారాయణరావు గౌరవించిందని తెలంగాణా భాష లో రాసిన పద్యాలు గేయాలు ప్రజలలో విస్తృతంగా ప్రాచుర్యం పొందాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరును గౌరవిస్తూ కాళోజీ నారాయణరావు విశ్వవిద్యాలయం ని స్థాపించిందనీ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 న ఆయన జయంతిని తెలంగాణా భాషా దినోత్సవంగా జరుపుకుంటారని ఆయన కవిత్వం భావాలు తెలంగాణ గళం ఎప్పటికీ ప్రజలగుండెల్లో నిలిచిపోతాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాహసిల్దార్ సంతోష్ ఆర్ ఐ అనిత తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్లు స్వాతి శిరీష రాకేష్ అఖిల్ కౌశిక్ ట్రైపిస్టు పద్మావతి భూభారతి ఆపరేటర్ సాగరిక చైన్ మెన్ లు రాజు రవీందర్ రికార్డ్ అసిస్టెంట్లు గుండు రాజ్ కుమార్ అనిల్ అటెండర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైతాళికుడు కాళోజీ జయంతి వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 9

అందరి గొడవ ను నా గొడవ అన్న ప్రజాకవి, అక్షర ఆయుధం ధరించి నిజాం పాలన పై పోరాడిన ధిక్కార స్వరం..సిరా చుక్క తో లక్ష మెదళ్ళను కదిలించిన అక్షర యోధుడు..బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష కోసం ఉద్యమించిన తెలంగాణ భాషావేత్త.. తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు, కాళోజీ జయంతి ని తెలంగాణ భాషా దినోత్సవంనీ ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి, కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విటోబా, ప్రజా కవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తెలుగు ఉపాధ్యాయులు కాళోజీ జీవితం, కవిత్వం



గురించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ అధికారి కొయ్యడ చంద్రమోహన్, ఉపాధ్యాయులు గుగులోత్ సునీత , కందిగట్ల రమేష్,వీరభద్ర శర్మ, బండి ఉప్పలయ్య ,ప్రవీణ్ రెడ్డి, మారం రోజా రాణి ,ఎస్ గోవర్ధన్, ఎన్ రాధ, పెద్దగోని సురేందర్, కొమ్ము శ్రీనివాస్ పిడి ,దుంపల స్వామి, నరసింహులు ,సంధ్య, వి.ఆర్. చా ర్యులు, బాబురావు రాజేశ్వరి, మురళి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని కలసిన టి బి ఎన్ ఆర్ కే ఎస్ నాయకులు

ధర్మసాగర్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త

:హైదరాబాద్ లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి నివాసంలో కార్మిక నాయకులు అందరూ కలిసి ఎక్స్ గ్రేసియా పెంచినందుకు గాను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామిని మంగళవారం శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నార్రవు మహేందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో అనేక సందర్భాల్లో అన్ని జిల్లాలలో కార్మిక సంక్షేమం కోసం సభలు సమావేశాలు ర్యాలీలు రాస్తారోకోలు నిర్వహించి మా కార్మిక నిధి నుండి సంక్షేమ పథకాలు రెండింతలు చేయాలని ప్రభుత్వన్నీ అడగడం జరిగిందనీ మా సమస్యలు ముఖ్య మంత్రి ఏనుముల



రేవత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలు తీర్చినందుకు తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమెల రాములు రాష్ట్ర ఉపాధ్యకులు బస్కే దశరథం రాష్ట్ర కార్యదర్శులు నల్ల స్వామి రాసమల్ల కొమురయ్యా కేశవులు జిల్లా అధ్యక్షులు ఎండి సాధిక్ జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలి

**హాస్టల్ లో సదుపాయాలు బాగుండాలి**

**హనుమకొండలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్**

సెప్టెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపరిచే విధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆదేవిధంగా ఐదు, ఆరు, ఏడు తరగతులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిక్షి ంచేందుకు తెలుగు ఆంగ్లం గణిత పాఠ్యాంశాలను విద్యార్థులతో కలెక్టర్ చదివించారు. ఈ నెలలో నిర్వహించనున్న మిడ్జెన్



టెస్ట్ కు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ను పరిశీలించి భోజనం ఎలా ఉంటుంది, మెనూ ప్రకారం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. డార్మెటరీ ని కూడా పరిశీలించారు. వాటర్ సమస్య ఉండగా దాని గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్లో సదుపాయాలు బాగా ఉండాలని సూచించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, హనుమకొండ ఎంఈవో నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన మండల స్థాయి కళా ఉత్సవ్

ధర్మసాగర్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):

ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కళా ఉత్సవం కార్యక్రమం నిర్వహిం చారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ధర్మ ప్రకాష్ ఉపాధ్యాయ బృందం కార్యక్రమ సమన్వ యకర్తలుగా వ్యవ హరించా రు.ఈ మండల స్థాయి కళా ఉత్సవంలో భాగంగా ధర్మసాగర్ మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కళా ప్రదర్శన




ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది.ఈ పోటీలకు సీనియర్ తెలుగు ఉపా ధ్యాయురాలు ఆర్.ఎన్ ఉమాదేవి సంగీత ఉపాధ్యాయురాలు ఎస్ హేమారాణి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.ఎంపికైన వారిలో సోలో శాస్త్రీయ నృత్యం విభాగంలో దక్ష రెడ్డి ఢిల్లీ పబ్లిక్ స్కూల్, బృంద నృత్యంలో లాస్య రేణుక మధుప్రియ రిత్విక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్, కథ కథనంలో మోనిక కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉన్నారని మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ తెలిపారు.

## కాళోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయం

సెప్టెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా హనుమకొండలోని నక్కలగుట్టలో ఉన్న కాళోజి నారాయణరావు విగ్రహానికి కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. కాళోజి నారాయణరావు ఆశయాలను ముందుకు కొనసాగించడానికి ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాటలను తూటాలలాగా మలిచి సమైక్యాంధ్ర గుండెల్లో నిద్రపోయిన మహాకవి కాళోజి నారాయణరావు అని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. కాళోజీ నారాయణరావు రచనలు, పదాలు, మాటలు ప్రజల కోసం, ఉద్యమాల కోసం ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు.. ప్రజల కోసం పదాలను పద్యాల రూపంగా అల్లిన మహా గొప్పకవి కాళోజి నారాయణరావు అని మాజీ కుడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ గుర్తు చేశారు.... ఈ కార్యక్రమంలో ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, ఓబిసి నాయకులు రామస్వామి గౌడ్ పులి రజనీకాంత్, పులి సారంగపాణి, రాజు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ వార్త

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా,సత్య శారద**

**వరంగల్ గిర్మాజీపేట ప్రభుత్వ**

**పాఠశాల ఆకస్మిక తనిఖీ**

వరంగల్ బ్యూరో ,9 సెప్టెంబర్, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా, సత్య శారద అన్నారు. వరంగల్ ఆటోనగర్ లోని గిర్మాజీపేట ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షయ పాత్ర వారిచే వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు రుచి గురించి అడిగి తెలుసుకుని, నిర్వాహకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పాఠశాలలోని పలు



అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షి ంచారు. మెరుగైన బోధన అందించుటకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష ్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు.మెరుగైన విద్య బోధించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట డిఆర్ ఓ విజయలక్షి ్మ, తహసీల్దార్ ఇక్బాల్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై బిజెపి ధర్నా

**బిజెపిని అడ్డుకున్న పోలీసులు**

భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై బిజెపి కార్యకర్తలు ధర్నా చేపట్టారు. మంగళవారం రోజున మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపట్టి అనంతరం సీఎం దిష్టిబొమ్మ దగ్ధానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలే ప్రధాని మోడిని ఆది గురువుగా ఆరాధిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతం గానికిసరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఎరువు సమస్యను సృష్టించి రైతాంగాన్ని పక్కదోవ పట్టించి మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో ఆరు మోసాలతో అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకెళ్లారని ఎద్దేవా చేశారు. రైతన్నలకు గతంలో కంటే ఈసారి అధిక యూరియాను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపించిందని సమస్య ను సృష్టించడం సరికాదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య దుర్గా సింగ్ ఊస కోయిల కిషన్ గూడెల్లి సదానందం బొజ్జపురి పృథ్వీరాజ్ కంకల సదానందం నిషాద్ ముద్దసాని వీరన్న దొంగల రానా గద్ద రాజేందర్ సింగం రాజేందర్ అఖిల్ అలుగు భాస్కర్ చొప్పరి నవీన్ బోడ రమేష్ ఉదయ్ గుంటి ప్రవీణ్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రీఆర్‌డి క్యాంప్‌కు ఎంపికైన కేయూ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :



ఎన్‌ఎస్‌ఎస్ ప్రీఆర్‌డి క్యాంపుకు ఎంపికైన కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ వాలంటీర్ సిఎస్ఇ బ్రాంచ్ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ అక్షయ పొన్నం ఎంపికయ్యా రు. ఈసందర్భంగా కేయూ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ప్రెసిడెంట్ ప్రొఫెసర్ బి.వెంకట్రాంరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూర్పాటి వెంకటేష్, పి.రచన, కళాశాల సూపరిండెంట్ వీరునాయక్ అభినందనలు తెలిపారు.



## బీసీ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :

కేయూ బీసీ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో కేయూ విసి ఆచార్య కె ప్రతాపరెడ్డిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీలో జనాభా దామాషా ప్రకారం బీసీ అధ్యాపకులకు 56పరిపాలన పదవులు అందించాలని, బీసీ అధ్యాపకుల సంఘానికి ఒక ఆఫీసురూమ్ కేటాయించాలని, యూనివర్సిటీలో బీపీ మండల్ విగ్రహం నిలబెట్టడానికి అనుమతి ఇవ్వాలని, ఎంబీసీ, సంచార జాతుల విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు కల్పించాలనే డిమాండ్లను ఉపకులపతి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కేయూ విసి ఆచార్య ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎర్రబోజ్జు రమేష్, సలహాదారులు డాక్టర్ తిరునహరి శేషు, ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మయ్య, జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీధర్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్యాం సుందరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగయ్య, డాక్టర్ శశిధర్, డాక్టర్ ఉషా, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ఫలితాలపై సిబిఐ ఎంక్వయిరీ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :




గ్రూప్ వన్ మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్ట్ తీర్పునిచ్చెన నేపథ్యంలో కేయూలో ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల రాంబాబు మాట్లాడుతూ గ్రూప్ వన్ ఫలితాలపై సిబిఐ ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గ్రూప్ వన్ మెయిన్స్ ఫలితాలను రద్దుచేస్తూ హైకోర్టుఇచ్చిన తీర్పు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, వెంటనే టీజీపీఎస్సీ బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువత ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేయూ అధ్యక్షుడు ఉబ్బటి హరికృష్ణ, సెక్రెటరీ జ్ఞానేశ్వర్, సతీష, డా.అగపాటి రాజుకుమార్, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, ఫణీంద్ర, శివంజి, చరణ్, సంజీవ్ అఖిల్, సాయి, సాగర్, రాజు, సాయి తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్ల పక్కన దేవత మూర్తుల విగ్రహాల అమ్మకాలు నిషేధం

**బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రోడ్ల పక్కన దేవత మూర్తుల విగ్రహాల అమ్మకాలు నిషిద్ధం అని బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు బల్దియా పరిధి లో రోడ్ల పక్కన దేవత మూర్తుల విగ్రహాలు అమ్మడం నిషేధం అని ఇందువల్ల ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా ప్రజలు వాహన దారులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని అరికట్టడానికి బల్దియా పరిధి వరంగల్ నగరానికి సంబంధించి ఉర్సు రంగలీల మైదానం, హన్మకొండ పరిధి లో హయగ్రీవ చారి గ్రౌండ్( కాళోజీ కళాక్షేత్రం ప్రక్క మైదానం) ప్రాంతాల్లో అమ్మకాలు జరుపుకోవాలని, విగ్రహాలు విక్రయించే వ్యాపారస్థులు ఖచ్చితం గా ఆయా ప్రాంతాల్లో మాత్రమే అమ్మకాలు జరపాలని అన్నారు. క్షేత్ర స్థాయి లో అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని, నిబంధనలు ఉల్లంఘించి రోడ్ల పక్కన విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని, కావున విగ్రహ విక్రయదారులు సూచించిన ప్రాంతాల్లో విగ్రహాలు అమ్మకాలు జరుపుకుంటూ బల్దియా కు సహకరించాలని ఆయన కోరారు.

## పన్ను బకాయిల వసూళ్లపై దృష్టి సారించండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**రెవెన్యూ అధికారులతో నల్లా పన్ను**

**బకాయిల వసూళ్ల పై సమీక్ష**

వరంగల్ బ్యూరో, 09 సెప్టెంబర్ , ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ పరిధిలోని నల్లా పన్ను బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని నగర మేయర్ గుండు సుధారాణి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఆర్ ఓ లు, ఆర్ ఐ లతో నల్లా పన్ను బకాయి ల వసూళ్ల పై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వసూళ్లు జరిపిన నల్లా బకాయిలను ఆర్ ఐ ల వారిగా అడిగి తెలుసుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించడం జరిగిందని, పేరుకుపోయిన నల్లా బకాయిల వసూళ్ల లక్ష ్యం రూ.45 కోట్లు ఉందన్న మేయర్ ఏ బి సి మూడు కేటగిరీలుగా విభజించి వసూళ్లు చేయాలని, పెద్ద మొత్తం లో బకాయి ఉన్న వారి జాబితాను బిల్ కలెక్టర్ల వారిగా అందజేసి వసూళ్లు చేయాలని, గత సంవత్సరం కంటే ఈసారి సుమారు 12!! అధిక లక్ష్యాన్ని సాధించాలని సి డి ఏం ఏ నుండి ఆదేశాలు ఉన్నాయని, అందుకోసం. ఇప్పటినుండి సమాయత్తం కావాలని, ఇందుకోసం పెద్ద మొత్తంలో బకాయి ఉన్న 150 మంది జాబితా తయారుచేసి బిల్ కలెక్టర్ ల వారిగా అందజేసి వసూళ్లు జరపాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఆర్ ఓ లు షెహజాది బేగం, శ్రీనివాస్, ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.



## కాళోజీ సేవలు చిరస్మరణీయం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం ప్రజాకవి,



పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్షలోమ్ తోకలిసి కలెక్టర్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని, ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కాళోజీ సేవలు శ్లాఘనీయం..

### - టీఎస్‌యుటీఎఫ్ అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు

*జనగామ టౌన్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :*
తెలంగాణ భాషను, యాసను అవమానిస్తున్న తరుణంలో తెలంగాణ భాషాభిమానంతో తెలంగాణా భాష విస్తృతం చేయడంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలి ఉద్యమంలో కీలకంగా పనిచేసి మరెందరికో దారి




చూపించారని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.చంద్రశేఖర్ రావు, మదూరి వెంకటేష్ అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఉన్న కాళోజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రచార మాధ్యమాలు అంతతేే ఉన్న సమయంలో తన రచనలు, కవితల ద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఊరూరా ప్రచారం చేసి ఉద్యమ కాంక్షను అందరిలో రగిలించారని, వారు చూపిన మార్గమే తర్వాత కాలంలో ఉవ్వెత్తున ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమానికి నాంది అయ్యిందని, తెలంగాణ సాహిత్యంలో చెరగని ముద్ర వేసిన కాళోజీ నారాయణ రావు సేవలు శ్లాఘనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణ, మండలాల బాధ్యులు కనకయ్య , శ్రీనివాస్, లక్ష్మణ్‌గౌడ్, ఆగయ్య, భాస్కర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రచనల ద్వారా స్ఫూర్తిని నింపిన కాళోజీ

*తరిగొప్పుల, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :*
కాళోజీ నారాయణరావు జయంతిని, తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వించదగ్గ విషయమని పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి



అన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంతోపాటు, వివిధ గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలలో కాళోజీ నారాయణరావు 111వ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆశయాలను అనుసరిస్తూ సమసమాజ నిర్మాణానికి అందరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ శశాంక్, అభిషేక్, పిఎస్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల తొలగింపుకు బహిరంగ వేలంలో పాల్గొనాలి

*జనగామ టౌన్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :*
జనగామ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చెట్ల తొలగింపుకు ఆసక్తిగల అభ్యర్థులు బహిరంగ వేలంలో పాల్గొనవలసిందిగా జిల్లా అటవీ క్షేత్ర అధికారి ఆర్. కొండల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో 132చెట్లు ఉన్నాయని వాటిని తొలగించేందుకు ఈనెల 12వ తేదీన ఉదయం 11:30గంటలకు గురుకుల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించే బహిరంగ వేలంలో ఆసక్తిగల అభ్యర్థులు పాల్గొని పదివేల రూపాయలు ఈఎండీ జమ చేయవలసినదిగా ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## కాళోజీకి ఘన నివాళులు

*నర్మెట, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :*
ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం నర్మెట మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మడిపల్లి ఐలయ్య మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు ప్రజలే నా దేవుళ్ళు అన్న కాళోజీ తత్వాన్ని ప్రతిఒక్కరు అనుసరించాలని, దిక్సూచి లాంటి ఆయన కవితలను విద్యార్థులు చదవాలని పిలుపునిచ్చారు. అనంతరం బొమ్మకూరు పాఠశాలలో ఫోటో గ్యాలరీని ప్రదర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయుడు రాజ కిరణ్ పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కీర్తి రమేష్, హెచ్ఎం మెరుగు రామరాజు, కార్యదర్శి సుజాత, అంగన్వాడీ టీచర్ నాగమణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంపట్ల నిర్లక్ష్యం తగదు

### - డీపీవో నాగపురి స్వరూపారాణి

*నర్మెట, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :*
పారిశుద్ధ్యంపట్ల పంచాయతీలు నిర్లక్ష్యం తగదని, 100శాతం పన్నుల వసూలు చేయాలని, మౌళికవసతుల కల్పనలో గ్రామాలు ముందుండాలని డిపిఓ నాగపురి స్వరూపారాణి అన్నారు. మండలంలోని మచ్చుపాడు గ్రామపంచాయతీని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసిన ఆమె పంచాయతీ రికార్డులను పరిశీలించడంతోపాటు గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం తాగునీటి ట్యాంకులను ఫ్లోరినేషన్ సకాలంలో నిర్వహించాలని అన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన, ఇంటి అనుమతుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించారు. సిబ్బంది రోజువారి పనుల రిజిస్టర్లు పారదర్శకంగా నిర్వహించడంతోపాటు కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. ఆమెవెంట పంచాయతీ కార్యదర్శి దామెరవంశీ, కరోబార్ లింగాల రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## శాంతిర్యాలీకి బలుదేరిన లంబాడ సంఘం నాయకులు

*తరిగొప్పుల, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :*
తరిగొప్పుల మండలంలో వివిధ తండాలకు సంబంధించిన గిరిజన లంబాడి సంఘస్తులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో తమ హక్కుల కోసం జరిగే



శాంతియుత ర్యాలీకి ఎల్‌జేఏ సి జిల్లా కో-కన్వీనర్ బానోతు రామకోటినాయక్, బుక్య జూంలాల్ నాయక్ ఆధ్వర్యంలో మండలకేంద్రం నుండి మంగళవారం బయలుదేరారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కొందరు నాయకులు లంబాడి లను షెడ్యూల్ తెగల (ఎస్టి) నుండి వేరు చేయాలని చేస్తున్న కుట్రను వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మూడవత్ రాజునాయక్, ధరావత్ లక్ష్మణ్‌నాయక్, భూక్యా రవి, జాటోత్ భీమ్‌సింగ్ నాయక్, బానోతు సోమ్లా నాయక్, భూక్య రాజశేఖర్, బానోతు అంజయ్య, మోహన్, బుక్య శివరాం, లావుడియా ఫుల్‌సింగ్, మాన్సింగ్ నాయక్, రాంచందర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నైపుణ్యం మెరుగుపర్చడానికి కృత్యమేళా

*బచ్చన్నపేట, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :*
ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడానికి వారిని మరింత సమర్థవంతంగా మార్చడానికి నిర్వహించే కృత్యమేళ పోటీ కార్యక్రమాలు అని ఎంపిడిఓ మమత అన్నారు. ఎంఈవో ఇర్రి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కృత్యమేళ పోటీలలో వివిధ ప్రభుత్వం పాఠశాలల నుండి 50మంది



ఉపాధ్యాయులు వివిధ అంశాలపై కృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు, పదవి విరమణపొందిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కృత్యమేళలో పలువురు ఉపాధ్యాయులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమాలలో భాగంగా, ఉపాధ్యాయులు వివిధ కార్యకలాపాలలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు సీతాఫలాల వేలం..

### - అటవీశాఖ క్షేత్రాధికారి కొండల్‌రెడ్డి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :*
బచ్చన్నపేట మండలంలోని మన్సాన్ పల్లి ఫారెస్ట్ పరిధిలోని సీతాఫలాల వేలం పాటలు ఈనెల 11న నిర్వహించనున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారులు మంగళవారం ఒక ప్రకట న ద్వారా తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ 2025-26 సంవత్సరంకు గాను వర్షాకాలం సీజన్‌లో పండిన సీతాఫలాలను దక్కించుకునే వేలం పాటలు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించనున్నట్లు, ఇందుకుగాను ముందస్తుగా వేలంపాటలో పాల్గొనే వారు వేలంపాటకు అర్హులుగా డబ్బులు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని, సీతాఫలాలు తెంపుకునే హక్కును పొందాలని ఫారెస్ట్ అధికారులు వెల్లడించారు. గతంలో వేలంపాటలో బకాయి గనుక ఉంటే జరగ బో యేవేలంపాటకు అనర్హులని, గతవేలంపాటకు తక్కువ వచ్చిన వాయిదావేసి తిరిగి వేలంపాట వేయబడుతుందని వెల్లడించారు. ఈఅవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు.

# మార్క్సిజం లెనినిజం విధానంతోనే దేశానికి విముక్తి

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచన విధానంతోనే దేశానికి విముక్తి లభిస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. మంగళవారం నూతన సమాజాన్ని నిర్మించినటువంటి మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులలో ముఖ్యమైనటువంటి మావో 49వ వర్ధంతి సిపి ఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ ఆనాడు చైనాలో ఉన్నటువంటి భౌతిక పరిస్థితులు నేడు భారతదేశంలో ఉన్నటువంటి పరిస్థితులు ఒకటే తీరుగా ఉన్నాయని రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని పీడిత ప్రజలందరినీ సమీకరించి సమీకరించి ఒక నూతన సమాజాన్ని నిర్మించి ప్రపంచ



మానవాళికి దిక్సూచిగా నిలవడం జరిగిందని ఆ వెలుగులో భారత దేశంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలని సమీకరించి అధికారంలో ఉన్నటువంటి హిందుత్వ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా బలమైనటువంటి విప్లవజమానిర్మాణమే సరైన మార్గమని అన్నారు ప్రజలు దోపిడీ పీడనకు అణచివేతకు గురవుతున్నప్పుడు వారు ప్రజా ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్ అవతారని తమ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాల్సి ఉంటుందని అందులో భాగంగానే మార్క్సిస్టు మహోపాధ్యాయుల త్యాగాలు మన ముందు ఉన్నాయని ఆ బాటలో పయనించాలని రాబోయే కాలంలో ప్రజలు తమ హక్కుల సాధన కోసం సంఘటిత ఉద్యమాల్ని నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా పోరాటకపోతే ప్రజలు అంధకారంగా మారుతారని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు కామ్రేడ్ గట్టి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, మల్లన్న, భద్రాజి, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు ఆకుతోట రాజు, సాంబన్న, పెద్దకాసు మల్లన్న, ఐ ఎఫ్ టి యు డివిజన్ నాయకులు గొల్లెనఅశోక్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## యూరియా కోసం జాతీయ రహదారి పై రైతుల ధర్నా

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



యూరియా అందక రైతులు ఇబ్బంది పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోకుండా రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని నర్సంపేట బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరములు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడే యూరియాను వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. యూరియా రైతులకు ఇవ్వాలని జాతీయ రహదారి పై ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి తాల్లపెల్లి రాం ప్రసాద్, మాజీ ఎంపీటీసీ భూక్య వీరన్న పిట్టల శ్రీనివాస్ బుర్ర ఆనంద0 భర్తీ పాక రవి మండల రాజమోళి బానోతు శంకర్ నాయక్ బానోతు జై కిసాన్ మాడిశెట్టి వేణు పిట్టల సురేందర్ దేశిని రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా వజ్జ రాజేష్

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పరికి ప్రశాంత్ అధ్యక్షతన గీతాంజలి డిజి స్కూల్ లో వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా విజ్ డమ్ హై స్కూల్ పిఈటి వజ్జ రాజేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అధ్యక్షులు పరికి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి యాట రవికుమార్, కోశాధికారి కరాటే భవాని చంద్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షులు వజ్జ రాజేష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన అసోసియేషన్ పెద్దలకు బాధ్యులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ యొక్క బాధ్యతను క్రమశిక్షణతో అసోసియేషన్ అభివృద్ధికి, క్రీడాకారులు మరియు క్రీడారంగం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇటుకాల దేవేందర్, కందకట్ల సతీష్, ఇరుగదుద్నిడ్ల వెంకటరత్నం, సహాయ కార్యదర్శులు ఓరుగంటి మహేష్, కుంట విజేందర్ యాదవ్, ఉరుసుల శేఖర్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి పుల్లూరి సుమన్ గౌడ్, మీడియా కార్యదర్శి సిరపురపు మహేష్, కమిటీ సభ్యులు మహమ్మద్ రియాజుద్దీన్, దుగ్గి సురేష్ పాల్గొన్నారు.

## విజ్‌డమ్ హైస్కూల్‌లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలంగాణ రాజకీయ, సామాజిక చైతన్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచి సాహిత్యంతో మన ప్రాంత అస్తిత్వాన్ని తట్టి లేపిన ప్రజాకవి, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని విజ్ డమ్ హైస్కూల్ లో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పలుకుబడుల భాషకు పట్టం కట్టాలని నినదించిన ప్రజా కవి, ప్రజల్లో చైతన్య దీప్తిని వెలిగించి వారి గొంతుకగా బతికిన కాళోజి చిరస్మరణీయులని, వారి జయంతి మనందరికీ ఆదర్శనీయమని పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు కాళోజి నారాయణరావు గారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, తెలుగు విషయోపాధ్యాయులు రాము, స్వామి, భద్రయ్య, ఉమలత, కల్పన, వీరభద్రయ్య లతోపాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నోస్కూల్లో కాళోజీ జయంతి వేడుకలు

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా లక్నేపల్లి లోని బాలాజీ టెక్నో స్కూల్ లో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ పి .రాజేంద్రప్రసాద్ హాజరై ముందుగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని రట్టహళ్లి లో సెప్టెంబర్ 9, 1914 న జన్మించిన కాళోజి ప్రాథమిక విద్య వరంగల్లోని మడికొండలో, న్యాయ శాస్త్ర విద్యను హైదరాబాదులో పూర్తి చేస్తాడు. ఇతను విద్యార్థి దశ నుంచే ఉద్యమాల పట్ల ఆకర్షితులై ఆర్య సమాజ్ ,పౌర హక్కుల సాధన ,ఆంధ్ర మహాసభ, హైదరాబాదులో స్వాతంత్ర ఉద్యమాన్ని నడిపించిన యోధుడనీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడుగా కొనసాగుతూ తెలంగాణ భాషకు అస్తిత్వ స్పృహను పెంచడంలో కాలోజీ కీలక పాత్ర వహించాడని కాళోజి స్ఫూర్తి తెలంగాణ సాధనలో ,ప్రగతిలో ఇమిడి ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.డి రియాజుద్దీన్, రమేష్, భాగ్యలక్ష్మి ్మ, విశాల, గణేష్ ,నరేష్, రంజిత్, రవీందర్, విజయ రాణి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుకు ఘనంగా సన్మానం

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండల ంలోని ప్రాథమిక పాఠశాల బాంజి పేటలో ఉపాధ్యాయు రాలుగా పనిచేస్తున్న ఎస్. రామేశ్వరి ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపికైంది. మాదన్నపేటలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు ఏ రామచంద్రు మాట్లాడుతూ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న వారికి గుర్తింపు ఉంటుందన్నారు. పేద బలహీన వర్గాల పిల్లలను ఉత్తమ పౌరువులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులకు అవకాశం ఉందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కాంప్లెక్స్ హెచ్ఎం ఏ రామచంద్రు, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్కే సర్దార్ ఉపాధ్యాయులు ఈదుల వీరస్వామి, కొంగర కవిత,రజిత కనకరాజు, బిక్షపతి, సుధా వాణి వెంకన్న, అశోక్, స్రవంతి,, సంతోష్, సిఆర్పి దూపటి చంద్రమోళి ు పాల్గొన్నారు.

## నాగారంలో వైద్య శిబిరం

నెక్కొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని నాగారం గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ అఖిల్ రోగులను పరీక్షి ంచారు వచ్చిన వారందరికీ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను ఎప్పుడు నిరక్ష ్యల్లి చేయబడుతున్నారు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు ఏ మాత్రం ఆరోగ్యం బాగో లేకున్నా ప్రభుత్వ ఆసుపత్రికి ఉచిత వైద్య సేవలు పొందాలన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, సిబ్బంది ప్రవళిక, పద్మ, ఆశా కార్యకర్తలు అరుణ, కళ్యాణి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్ వర్క్‌షాప్

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేటలోని భౌతిక శాస్త్ర విభాగం, హైదరాబాదుకు చెందిన సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ భాగస్వామ్యంతో సెప్టెంబర్ 10, 2025 ఒక రోజు రోబోటిక్స్ వర్క్‌షాప్‌ను (కార్యశాల) నిర్వహిస్తున్నారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నమోదు చేసుకున్న విద్యార్థుల నుండి ఎంపిక చేసిన 40 మంది విద్యార్థులకు 21 ప్రాక్టికల్ రోబోటిక్ ప్రయోగాల ద్వారా ప్రత్యక్ష శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. సాంప్రదాయ విద్యా విధానానికి, ఆధునిక సాంకేతిక ప్రపంచ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే ఈ వర్క్‌షాప్ యొక్క లక్ష ్యం. దీనికి సంబంధి.ంచిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

**వెలిశాలలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే**



టేకుమట్ల సెప్టెంబర్ 09 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని అంకుశాపూర్ నుండి సుబ్బక్కపల్లి వరకు 10 లక్షలు, రామకృష్ణాపూర్ (టి) ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంకుశాపూర్ 10 లక్షలు, రామకృష్ణాపూర్( టీ )నుండి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డుకు కోటి రూపాయల తో, శంకుస్థాపనలు, వెలిశాల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, మారుమూల పల్లెల్లో నెలకున్న అనేక మౌలిక వసతులను, అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నారని, విద్యా వైద్య రంగాలకు ప్రత్యేక చొరవ చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మారుమూల గ్రామాలలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, మారుమూల గ్రామాల్లో స్వయం సహాయక బృందాలలో పనిచేస్తున్న మహిళల కోసం భవనాలను మంజూరు ఇస్తామని ఆయన అన్నారు. అభివృద్ధిని, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే విజయలక్ష్మి , ఎంపీడీవో పనస అనిత, పి ఆర్ డి ఈ రవికుమార్, ఏఈ మానసిరెడ్డి, ఎంపీ ఓ సురేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు )మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యల చిరంజీవి, కూర వెంకట రాజిరెడ్డి, వంగ నరేష్, నారాయణరావు, జంగపల్లి సారయ్య, బండ రగోతం రెడ్డి, ఉమ్మడి చిట్యాల మండలం మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ అంకుశాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం ఓదెలు, కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ (టి ) గ్రామ శాఖ అధ్యక్షులు కొడగాని నవీన్, నూనెటి రమేష్, నాన వే ణ రాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనుల నిధుల మంజూరుపై హర్షం

**మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం**

కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



కాటారం మండలం దేవరాంపల్లి (రేగులగూడెం గ్రామపంచాయతీ) గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు మంగళవారం దేవరాంపల్లి ప్రధాన కూడలి వద్ద ఐటీ పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అద్దూరి లక్ష్మణ్ కుమార్ సంక్షేమ శాఖ మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేవరాంపల్లి నుండి ఎడ్లపల్లి వరకు రూ.4.45 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులను విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.సంక్షేమ శాఖ మంత్రి అద్దూరి లక్ష్మణ్ కుమార్ గిరిజన సంక్షేమ శాఖ నుండి నిధులు విడుదల చేసినందు కు గ్రామ రైతులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లమారి రమేష్, రేగులగూడెం మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు, మొగిలి రాజ్ కుమార్ మంతెన అనిల్ కుమార్, గంధం బాలరాజు, పాగే సురేష్, నూకల సారయ్య,కుమ్మరి నగేష్, పిల్లమరి నరేష్, దావు రాజేందర్, గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జవాన్ రమేష్ కు కన్నీటి వీడ్కోలు

**హాజరైన సిఐఎస్ఎఫ్ జవానులు**

చిట్యాల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండల కేంద్ర శివారు మహారాజుల కాలనీకి చెందిన సిఐఎస్ఎఫ్ జవాను ఆరేపల్లి రమేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన జవాన్ అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన చిట్యాలలో ఘనంగా జరిగాయి. సిఐఎస్ఎఫ్ జవానులు ప్రభుత్వ, పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామానికి చేరుకుని రమేష్ భౌతిక కాయానికి జాతీయ జెండా కప్పి , పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుమారుడు నిప్పు పట్టగానే అంతిమయాత్ర సాగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై రమేష్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. బంధుమిత్రులు, తోటి స్నేహితుల , తల్లిదండ్రుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు కొనసాగాయి. మహారాజుల కాలనీ నుండి, చింతలపల్లి వైకుంఠధామానికి అంతిమయాత్ర కొనసాగింది. వైకుంఠధామంలో సిఐఎఫ్ఎస్ సిబ్బంది , ప్రభుత్వ లాంఛనాల ప్రకారం అంతిమయాత్ర అనంతరం జాతీయ జెండాను జవాన్ రమేష్ భార్య మమతకు అప్పగించి సన్మానించారు. రమేష్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిన పూనారు. కార్యక్రమంలో రమేష్ బంధుమిత్రులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు.



## గల్లంతైన వెంకటేష్ మృతదేహం లభ్యం

కాళేశ్వరం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారం బ్యారేజ్ వద్ద సోమవారం గల్లంతైన గడ్డం వెంకటేష్ మృతదేహం లభ్యమైంది. సోమవారం నాటు పడవతో గడ్డం వెంకటేష్ తో పాటు మరొక వ్యక్తి కృష్ణ అనే వ్యక్తి ప్రయాణిస్తున్న సంఘటనలో అన్నారం బ్యారేజ్ వద్ద ప్రమాదవశాత్తు అట్టి పడవకు బ్యారేజ్ గేట్లు తగులాయి. దీంతో కృష్ణ అనే వ్యక్తి అట్టి వరద ఉధృతికి సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డాడు. కాగా గల్లంతైన గడ్డం వెంకటేష్ ఆచూకీ కోసం రెండు జిల్లాల పోలీస్ లు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. అయినను కానీ సోమవారం తన ఆచూకీ ఇలా లభ్యం కాలేదు. కాగా మంగళవారం వేగవంతంగా చేపట్టిన గాలింపు చర్యల్లో గడ్డం వెంకటేష్ మృతదేహం లభ్యమయింది. దీనితో కుటుంబ సభ్యులు, వారి బంధువులు పుట్టెడు దుఃఖంతో రోదిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు గిరిజన బాలుర విద్యార్థుల ఎంపిక

**అభినందించిన బోధన, బోధ నేతర బృందం**

కాటారం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీల విజేతలు కాటారం బాలుర కళాశాలకు చెందిన విద్యార్థులు 9వ తరగతి చదువుతున్న దేవ సోత్ నవీన్ విజువల్ ఆర్ట్స్ సోలో 3డి స్కూల్పర్ భాగంలో జిల్లా స్థాయి మొదటి బహుమతి, విజువల్ ఆర్ట్స్ గ్రూప్ 3డి విభాగంలో ఈ. ఓం రెడ్డి, బి.మనికంఠ, బి. దుర్గా ప్రసాద్ జిల్లా స్థాయి మొదటి బహుమతి సాధించారు. జిల్లాస్థాయి విజువల్ ఆర్ట్స్ విభాగాలలో మొదటి స్థాయి బహుమతులు పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి కళా ఉత్సవ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ హెచ్.రాజేందర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ హెచ్ .రాజేందర్, వైస్.ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, డిప్యూటీ వార్డెన్ మహేందర్, ఆర్ట్ టీచర్ ఆడెపు రజనీకాంత్, అధ్యాపకులు బలరాం, కృష్ణమాచారి, సంతోష్, ఉపాధ్యాయులు రాజబాబు, వెంకట్రామిరెడ్డి,

## స్థానిక ఎన్నికల్లో ముస్లింలకు పెద్దపీటం వేసే దిశగా ముందుకు వెళ్ళాలి

**మాజీ కాటారం మండల కో ఆప్షన్ మెంబర్ జావేద్ ఖాన్**

కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

కాటారం మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి,కాటారం మండల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల ..నేపథ్యంలో, మైనారిటీ వర్గాల ప్రాతినిధిత్వం పెంచే దిశగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు కాటారం మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జావిద్ ఖాన్ ప్రకటించారు.ఈ మండల పరిధిలో జనాభా ప్రకారం:హిందూ – 35,608 (95.37శాతం)ముస్లిం – 1,410 (3.78శాతం)క్రిస్టియన్ – 277 (0.74శాతం)సిక్ – 5 (0.01శాతం) మొత్తం మైనారిటీ జనాభా ఉన్నప్పటికీ, ముస్లిం వర్గానికి ప్రాతినిధ్యం తక్కువగానే ఉంది. ముస్లిం మైనారిటీలు అన్ని రంగాల్లో – విద్య, ఉపాధి, రాజకీయాలు – ముందుకు రావాలంటే, వారికి రాజకీయ ప్రాతినిధ్యం అత్యవసరం అన్నారు.కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనారిటీలకు ప్రత్యేకంగా టికెట్లు కేటాయించి, ముస్లిం వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే మా కోరికను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాము.ఈ ప్రాంత ప్రజలకు సేవచేయాలనే సంకల్పంతో ఉన్న ముస్లిం సహోదరుల ఆకాంక్షను గౌరవనీయులైన మీరు పరిగణనలోకి తీసుకుంటారని నమ్మకంగా ఎదురుచూస్తున్నామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన ఎంపీ వంశీకృష్ణ

మహదేవపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో సెక్యూరిటీ గార్డు గా పనిచేస్తున్న గోల్కొండ చిన్ని కుమారుడు సామ్యూల్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు.విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ కొన్ని నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయించారు.మంగళవారం ఎంపీ అభిమానులు బియ్యంతో పాటు కిరాణా సామాను అందజేశారు. చిర్ర మహేష్, చింతకుంట్ల సతీష్, నల్లభూగ నాగరాజు,ఆసుపత్రి సిబ్బంది హసేన్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవం

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో మంగళవారం సేవాలాల్ సేన పదవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సేవాలాల్ వెంకన్ననాయక్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుల పిలుపులో భాగంగా అన్ని జిల్లా, మండల, గ్రామాలు, తండాల్లో ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారింగా నిర్వహించుటకు రూ.కోటి మంజూరు చేయించుటకు, ఏజెన్సీలో ఉన్న గిరిజనులకు ఉద్యోగాలు ఇప్పించడంలో, ట్యాంక్‌బండ్‌పై తీజ్ ఉత్సవాలు చేసిన ఘనత సేవాలాల్ సేనదేనని జాతికి ఎక్కడ ఆపద వచ్చినా సేన అక్కడుంటుందన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొంతమంది చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడంలో సేవాలాల్ సేన పాత్ర కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్, భారత్ కిషన్, వీరునాథ్, సురేష్, బాలునాయక్, రాంబాబు, భూక్య స్రవంతి, సురేందర్, సుమన్‌నాయక్, రమేష్‌నాయక్, సురేష్‌నాయక్, శ్రీను, సాంబశివ, నికిత, నవీన, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎంను కలసిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తన జన్మదినోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవీందర్‌రావుకు మాజీ సీఎం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్లపల్లి సంధ్యారాణి, కుమారులు యశ్వంత్‌రావు, నిఖిల, డాక్టర్ తక్కెళ్లపల్లి దుష్యంత్ రావు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**గార్ల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

ప్రజాకవి కాళోజి జయంతిని గార్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి ఆధ్వర్యంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు అంటే ఆయనకు చాలా ఇష్టమని, తెలంగాణలో జరిగిన గ్రంథాలయోద్యమంలో, భాషోద్యమంలో కీలకపాత్ర పోషించాడన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని తమ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు చాంప్ల, జోగ్య, నాగేశ్వరరావు, సత్యనారాయణ, రాంబాబు, రమణ, రాకేష్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**-డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో..**

కాళోజి జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని, కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి తన రచనలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు పున్నం చందర్, రాజేష్, సుందరయ్య, స్వరూప రాణి, రామకోటేశ్వరరావు, మేఘన, అనూష, బోధనేతర సిబ్బంది పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## మావో స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ మావో స్ఫూర్తితో ఉద్యమిద్దామని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు హలావత్ లింగన్న అన్నారు. మావో 49వ వర్ధంతి సందర్భంగా స్థానిక భట్టు అంజయ్య స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్‌తో కలసి మాట్లాడుతూ మావో తన పోరాటాలతో గ్రామాలను విముక్తి చేసుకుంటూ చివరకు పట్టణాలను కూడా విముక్తి చేశాడన్నారు. విప్లవ విజయవంతం కోసం అనేక రచనలు చేసి కార్యకర్తలను కార్మోన్ముఖులను తయారుచేశాడన్నారు. మార్క్సిజం, లెనినిజం మావో ఆలోచన విధానం వెలుగులో విప్లవాన్ని ముందుకు తీసుకపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామ పాపయ్య, పర్వత కోటేష్, కృష్ణవేణి, కృష్ణ, యాకయ్య, సురేష్, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మావో 49వ వర్ధంతి వేడుకలు

**బయ్యారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



మావో 49వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బయ్యారం మండలకేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞానకేంద్రంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ మావో నాయకత్వంలో 1949లో రిపబ్లిక్ చైనా కమ్యూనిస్టు పార్టీని నిర్మించి షాంకైషేక్, కుమింగ్ టాప్ భూస్వామ్యవాదులకు వ్యతిరేకంగా సన్ యెట్ సేన్ కూటమిని ఏర్పాటు చేశారన్నారు. గోరిల్లా సైన్యం ద్వారా రెండు లక్షల సైన్యం, ఎర్రసైన్యంతో లాంగ్‌మార్చ్ నిర్వహించి సామ్రాజ్యవాదుల నుండి దేశాన్ని విముక్తిగావించాడన్నారు. భౌగోళికంగా మన దేశం కూడా చైనాకి స్వరూపమైన భౌతిక పరిస్థితులు ఉంటాయని, దానికి అనుగుణంగా భారతదేశంలో కూడా చైనా తరహా పరిస్థితులకు అనుగుణంగా అనుభవించడం ద్వారా సామాజిక, రాజకీయంగా మార్పులు తీసుకరావడం ద్వారానే ప్రజలకు విముక్తి కలుగుతుందన్నారు. కామ్రేడ్ మావో చైనాలో భూ పంపిణి చేసి వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధి చేశాడని ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచాడన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, రాకేష్, వీరభద్రం, నాగేశ్వరరావు, రమేష్, ఐలయ్య, శేషు, శంకర్, మురళి, సుధాకర్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రైతులకు సరిపడా యూరియా ఉంది

**-రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు**

**-శనిగపురం పిఎసిఎస్‌లో యూరియా పంపిణి**

**-రూరల్ సిఐ సర్వయ్య**

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలకు చోటులేకుండా యూరియా పంపిణీ చేస్తున్నట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని కురవి, గుండ్రాతిమడుగు, కేసముద్రం, శనిగపురం తదితర పిఎసిఎస్ కేంద్రాలను సందర్శించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకుండా రైతులకు యూరియా పంపిణి జరుగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో పిఎసిఎస్ శనిగపురంలో దగ్గరుండి రైతులకు యూరియా పంపిణి సక్రమంగా జరిగేలా చూశారు. రైతులు అవసరం మేరకే యూరియా తీసుకెళ్లాలని సూచించారు. రైతులందరికి యూరియా సరిపడా అందుబాటులో ఉందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు. సిఐ వెంట రూరల్ ఎస్సై దీపిక, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ ప్రజల కోసం కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయం

**బయ్యారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాళోజీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సి.హెచ్ నాగరాజు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహశీల్దారు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచి దిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కొనియాడారు. బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ కీర్తించారు. ఆయన స్ఫూర్తి కొనసాగే విధంగా ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నాటి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆర్.ఐ సందీప్, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ, చిరంజీవి, శ్రీవాస్తవ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు యూరియా పంపిణి జరుగడం లేదు

**-ఏవో తిరుపతిరెడ్డి**

**మహబూబాబాద్ అగ్రికల్చర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మండలంలోని రైతులకు నేడు బుధవారం యూరియా పంపిణీ చేయడం లేదని మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని రైతువేధికల వద్ద, సొసైటిల వద్ద యూరియా టోకెన్లు జారీ చేయడం లేదన్నారు. రైతులు గమనించి యూరియా టోకెన్ల కోసం రావోద్దని సూచించారు. మరల వచ్చే యూరియా పంపిణీ, కొత్త టోకెన్లను ఎప్పుడు జారీ చేస్తామనే సమాచారం తెలియజేస్తామని తెలిపారు.

## ఘనంగా కాళోజి జయంతి

ప్రభాత వార్త వాజేడు

వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వాజేడు మండల విద్యాశాఖాధికారి తేజావత్



వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ మండలిక భాష కోసం చేసిన కృషిని తెలియజేశారు. కాళోజీ లాంటి మనస్తత్వం కలిసిన వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆనందరావు అన్నారు. మరణంలో సైతం జీవించి ఉన్న వ్యక్తి కాళోజి నారాయణరావు గారు అని అన్నారు. కాళోజి మరణించిన తర్వాత తన శరీరాన్ని వైద్య కళాశాలకు అందించిన ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర్లరావు మాట్లాడుతూ కాళోజి చేసిన సమాజసేవను గుర్తు చేశారు భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో, నిజాం వ్యతిరేక ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజి నారాయణరావు చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. అప్పుడున్న సమైక్య పాలకులకు వ్యతిరేకంగా ఆయన రాసిన కవిత్వాన్ని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, మల్లయ్య, వెంకటరమణి ,ఆనంద్ శ్రీకాంత్, కుమార్ బాబు కంచు ప్రభాకర్, రాజేష్ షిండే, వస్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఎండి 320 అవార్డు నైట్ లో అవార్డ్స్ అందుకున్న ములుగు లయన్స్ సభ్యులు

ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :

లయన్స్ ఇంటర్నేషనల్ ఎండి 320 మల్టిపుల్ అవార్డు నైట్ కార్యక్రమం నిన్న రాత్రి కేబీఎన్ కన్వెన్షన్,కొంపల్లి హైదరాబాద్ నందు అంగరంగ వైభవంగా జరిగినది 2024 25 సంవత్సర కాలానికి 8 డిస్ట్రిక్ట నుండి లయన్స్ సభ్యుల యొక్క సేవలు గుర్తించి వారికి మల్టిపుల్ లెవల్లో ప్రత్యేకమైన అవార్డుతో లయన్ జి బాపూరావు ఐపిడి జి చైర్మన్ ఎల్ సి ఓ ఐ ముఖ్యఅతిథిగా, సునీల్ కుమార్ పి ఐ డి.సి ఏ 6 ఏరియా లీడర్, ఎండి 320 ఏరియామల్టిపుల్ కౌన్సిల్ సభ్యులు, 8 డిస్ట్రిక్ట గవర్నర్ల సమక్షంలో సేవా కార్యక్రమాలు చేసిన లయన్స్ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ నుండి 2024 25 కాలంలో అనేక సేవా కార్యక్రమాలు అవగాహన సదస్సులు నిర్వహించినందుకు గాను లయన్ చుంచు రమేష్ సెక్రటరీ, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి ట్రెజరర్ లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానించే జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లయన్ జి బాబురావు స్పెషల్ అతిథి లయన్ ఆర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇండియాలో ఎండి 320 చాలా ప్రత్యేకత ఉందని సేవా కార్యక్రమంలో ఇంటర్నేషనల్ లెవల్లో ముందుంటారని అన్నారు రాబోయే కాలంలో కూడా సేవా కార్యక్రమాలు ముందుండాలని ఇంటర్నేషనల్ లెవల్లో అవార్డులు తీసుకోవాలని అన్నారు మెంబర్షిప్ గ్రోత్ లో కూడా ఇంటర్నేషనల్ లెవెల్ లో ఎండి 320 ముందుందని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డ్స్ అందుకున్న లయన్స్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల గోపాలరావు గ్యాట్ ఏరియా లీడర్,దీపక్ భట్టాచార్జి ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్, లయన్ రాజేంద్రప్రసాద్ కౌన్సిల్ చైర్మన్,నరేందర్ రెడ్డి ఎల్ సి ఎఫ్ ఏరియా లీడర్, కౌన్సిల్ టీం రాజిరెడ్డి మోహన్రావు, హరీష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శివప్రసాద్, మల్లారెడ్డి,ఎనిమిది డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఉప గవర్నర్లు రెండవ గవర్నర్లు లయన్స్ లీడర్స్ లయన్స్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## గూగూల్ స్టూడెంట్ అంబాసిడర్లుగా జయముఖి విద్యార్థులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక జయముఖి కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు ఇంటర్నేషనల్ గూగూల్ స్టూడెంట్ అంబాసిడర్లుగా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జానకి తెలిపారు. ఈ పోటీల్లో 1100 మంది విద్యార్థులు పాల్గొనగా కొంత మంది మాత్రమే ఎంపికవుతారన్నారు. అందులో కళాశాల నుండి కోకల సంతోష్ బిటెక్ థార్డ్ ఇయర్ కోకల మణికంఠ ఫైనలియర్, అక్షయ్‌కుమార్ ఫైనలియర్‌లు ఎంపికకావడం జరిగిందన్నారు. వీరు గూగుల్ సంస్థకు సంబంధించిన టెక్నాలజీని విద్యార్థులకు పరిచయం చేయడం, వర్క్‌షాపులు ట్రేనింగ్ ప్రోగ్రామ్‌లు వంటివి చేపడుతారన్నారు. కాగా తమ కళాశాల నుండి గూగుల్ అంబాజిడర్లుగా విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఓఎస్‌డి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు, అకాడమీ డీన్ డా.హమీద్‌పాషా, డా.జోష్‌మెరి, డా.గౌతమి, ప్రొ.వరుణ్, ప్రొ.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలు మాని యూరియాను అందించాలి

నెక్కొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



యూరియాను అందించడంలో కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు మాని ప్రతి రైతుకు సరిపడా యూరియాను అందించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘం సూరయ్య, నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం రైతులు కుటుంబాలతో సహా మహిళలు పిల్లలు పెద్దలు నెక్కొండ రైతు వేదిక దగ్గర లైన్ లో నిలబడడం చాలా బాధాకరం అని అదే విధంగా రాత్రిళ్ళు వాళ్ళు పడుకోవడానికి దుప్పట్లు, చద్దార్లు తీసుకొని యూరియా కోసం లైన్లో ఎదురు చూడడం చాలా విచార కారం అని వారు అన్నారు. గడిచిన మూడు రోజులనుండి రైతు లా పరిస్థితి ఇదేనాని ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే రైతుల పరిస్థితి అర్థం చేసుకొని రైతులకు సకాలంలో యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధోనికాల సారంగపాణి, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నెక్కొండ మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీర భద్రం కారింగుల సురేష్ గౌడ్, పాడిశెట్టి సత్యం, బక్కి కుమారస్వామి, చెరుకు లెనిన్ పాల్గొన్నారు

## తొర్రూరు వార్త

## శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించాలి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దక్షి ణామూర్తి అన్నారు.మంగళవారం క్వాటమ్ ఏజ్ అనే అంశం పై జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ స్థానిక ఏకశిలా స్కూల్ లో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.... టెక్నాలజీలో వస్తున్న నూతన విధానాలను తెలుసుకొనుటకు వారిలోని శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుటకు, సైంటిఫిక్



Attitude ను పెంపొందించుటకు ఇలాంటి కార్యక్రమాలు చాలా దోహదపడతాయని,విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఉపయోగపడతాయని, క్లిష్టమైన టాపిక్ అయినప్పటికీ గైడ్ టీచర్లు విద్యార్థులను ప్రిపేర్ చేశారని విద్యార్థులు అన్ని కార్యక్రమాల్లో పాల్గొని బహుముఖ ప్రజ్ఞాశాలులు గా ఎదగాలని పేర్కొన్నారు. ఈ సెమినార్ లో వివిధ యాజమాన్య స్కూల్స్ నుండి 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఆర్. లక్ష్మి ప్రసన్న, Ekashila Angels HS మహబూబాబాద్, విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడినది. జి లలిత, జడ్.పి.హెచ్.ఎస్ పెనుగొండ school విద్యార్థి ద్వితీయ స్థానం, బి సాహితి, ఏకశిలా angels HS school విద్యార్థి తృతీయ స్థానం పొందినారు. సెమినార్ న్యాయ నిర్ణేత లుగా జుజు రావు, నర్సి రెడ్డి వ్యవహారించినారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ రవీందర్‌రావు జన్మదిన వేడుక

నెల్లికుదురు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త

ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు జన్మదినంను పురస్కరించుకుని మండల బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,డివిజన్ యూత్ ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్,జెఎంఎం జాతీయ కార్యదర్శితోపాటు పలువురు నాయకులు ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛాన్ని అందచేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా నాయకులు తూళ్ళ వివేక్,మునిగంటి కుమార్,మదనతుర్తి గ్రామశాఖ అధ్యక్షులు మంద అశోక్,వట్టణ ప్రధాన కార్యదర్శి వరిపల్లి వెంకటేష్,మండల యూత్ నాయకులు ఆకుల మల్లేష్,వలుకల



## ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇళ్లను పూర్తి చేయాలి

### మండల అభివృద్ధి అధికారిని జంపాల మమత.

గోవిందరావుపేట ప్రభాతవా

ఇందిరమ్మ లబ్ధిదారులు ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని,మండల కేంద్రంలో స్లాబ్ పోస్తున్న, ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం మండల అభివృద్ధి అధికారిని జంపాల మమత, ఎంపీవో ఇన్చార్జ్ దేగల శంకర్ తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం, మూడవ విడత బిల్లు కోసం, స్లాబ్ పోస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు సూచించారు., ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న మేస్త్రీలను, పని వాళ్లతో మాట్లాడుతూ, లబ్ధిదారులు సకాలంలో పైసలు ఇస్తున్నారా లేదా తెలుసుకున్నారు, వర్షాలు ఎక్కువగా వస్తున్నందున, ముందస్తుగా స్లాబ్ పోసే లబ్ధిదారులు, ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలని, అలాగే పరదాలు కూడా అందుబాటులో ఉంచుకోవాలని, మీరు ఇల్లు నిర్మించిన ప్రకారం బిల్లులు అందుతాయని, తెలిపారు, ఇంటి నిర్మాణంలో మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీకు ఎప్పుడు అందుబాటులో,పంచాయతీ కార్యదర్శి శంకర్, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలకుడు ఏ. ఈ. ఇసాక్ హుస్సేన్ అందుబాటులో ఉంటారని ఆమె అన్నారు.



# చదువుకునే విద్యార్థులకు శాపంగా మారిన యూరియా పంపిణీ

**-పంచాయతీ, పాఠశాలలే రైతు సొసైటిలకు అడ్డాలు**

**-ప్రభుత్వ పాఠశాలలో రైతులకు యూరియా కూపన్ల పంపిణీ**

**-చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

*బయ్యారం,సెప్టెంబర్9,ప్రభాతవార్త:*

రైతులకు ఎరువులను పంపిణీ చేయడానికి గ్రామపంచాయతీలను గోడౌన్ అడ్డాలుగా వాడుకుంటూ నాయకులు కొన్నెళ్లుగా తమ కార్యకలాపాలను యదేచ్చగా కొనసాగిస్తున్నారు. ఇటీవల యూరియా కొరత రైతులకు శాపంగా మారినా యూరియా పంపిణీ విషయంలో ప్రభుత్వ పాఠశాలలకు శాపంగా మారింది. వివరాల్లోకి వెళితె.. బయ్యారం మండలంలోని రైతు సహకార సంఘం కార్యాలయం అనేక సంవత్సరాల నుండి కొనసాగుతుంది. గత రెండు మూడు సంవత్సరాల నుండి సొసైటి సొసైటి అనుబంధంగా పలు గ్రామపంచాయతీ పరిధిలో సొసైటి అనుబంధ సెంటర్‌లను కొనసాగిస్తు రైతులకు చేరువగా సేవలు అందిస్తున్నట్లు తెలుపుతున్నారు.

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం రైతులు యూరియా కోసం ప్రభుత్వ పాఠశాలలో పెద్దఎత్తున గుమిగూడి క్యూలైన్‌లు కట్టి కూపన్ల కోసం బారులు తీరి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్‌ల పర్యవేక్షణలో కూపన్‌ల కోసం పాఠశాల నడుస్తున్న సందర్భంలో రైతులు అధిక సంఖ్యలో చేరుకోవడంతో విద్యార్థులు ఒకింత ఆందోళనకు గురైయ్యారు. సాయంత్రం మూడు గంటలకే బడిగంట కొట్టి ఇంటికి పంపించినట్లు సమాచారం. యూరియా కోసం ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కనే సొసైటి నిర్వహకులు ఒ గదిని గోడౌన్‌గా మార్చి యూరియాను నిల్వ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో రైతులు కూపన్లు తీసుకొని గ్రామపంచాయతీలోని యూరియా గోడౌన్ వద్ద యూరియా కట్టలను రైతులకు అధికారులు పంపిణీ చేశారు.

ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి దేవెంద్రచారిని వివరణ కొరగా పాఠశాల నడుస్తున్న సమయంలో రైతులు కూపన్ల కోసం వచ్చిన విషయంపై నాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, పాఠశాలలో విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగకుండా కూపన్ల పంపిణీపై ముందస్తు అనుమతి తీసుకోవాలని దీనిపై పరిశీలన చేసి వివరాలు తెలుసుకుంటామన్నారు.

ఎంపిడివో విజయలక్ష్మిని వివరణ కొరగా ఉప్పలపాడు గ్రామపంచాయతీలో సొసైటి సబ్‌సెంటర్ కోసం పంచాయతీ కార్యాలయ గదిని వాడుకుంటున్నట్లు తమకు తెలియదని పూర్తి వివరాలు అడిగి తెలుసుకుంటానని చెప్పారు.

మహబూబాబాద్ జిల్లా డిపిఓ హరిప్రసాద్‌ను ఫోన్‌లో వివరణ కొరే ప్రయత్నం చేయగా మీటింగ్‌లో ఉన్నానని తెలిపారు.





## దుగ్గొండి ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలి

**దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

దుగ్గొండి ప్రాథమిక వైద్య కేంద్రాన్ని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్



చేయాలని ఏబీఎస్‌ఎఫ్ స్వేరోస్ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ జిల్లా వైద్యాధికారి డా.సాంబశివుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, స్వేరోస్ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఫ్లోరైడ్ షుగర్, బీపీ, సోరియాసిస్, ఇతర వ్యాదులతో ప్రభుత్వ ఆసుపత్రికి రోగులకు సకాలంలో వైద్యం అందించాల్సిన ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో మండల ప్రజలు వరంగల్ నర్సంపేట ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు స్పందించి దుగ్గొండి ప్రభుత్వ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలని జిల్లా వైద్య అధికారి కోరారు. సమయ్య, రాజు, ప్రమోద్ పాల్గొన్నారు.

## స్త్రీనిధి రాష్ట్ర అధ్యక్షురాలిగా రజిత ఎన్నిక

**నెక్కొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ స్త్రీనిధి(ఎస్‌హెచ్‌జీ) రాష్ట్ర అధ్యక్షురాలిగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన గుండబోయిన రజిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సామాన్య కుటుంబ నేపథ్యం నుండి రాష్ట్ర స్థాయిలో ఎన్నిక కావడంతో మండల ప్రజలు అభినందిస్తూన్నారు. ఈసందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మన ప్రాంత మహిళ స్వయం సహాయక సంఘాలకు విలువైన సేవలను అందించి వారి ఆర్థికఅభివృద్ధికి సహకరించాలని కోరారు.



## స్థానిక ఎన్నికల కోసం కార్యకర్తలు సిద్ధం కావాలి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కార్యకర్తలు సన్నద్ధం కావాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో కార్యకర్తల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెసళ్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యకర్తలే పార్టీకి మూల స్థంబాలని ఐక్యంగా ఉండి. గెలుపుకోసం పనిచేయాలన్నారు.

**-నూతన కమిటి ఎన్నిక....**

గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటిని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా మంద సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చీకటి చిన్నరాజు, ఉపాధ్యక్షులుగా కూరపాటి సదయ్య, కుక్కల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శులుగా ప్రభాకర్, సప్పిడి సాగర్, కార్యదర్శులుగా పైండ్ల వెంకన్న, అనుముల సుధాకర్, కోశాధికారిగా భూంపెల్లి ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా రాకం సురేష్, సప్పిడి నరేష్‌లు ఉన్నారు. అలాగే నూతన యూత్ అధ్యక్షుడిగా పసునూరి ప్రణయ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాడెం కార్తిక్, ఉపాధ్యక్షులుగా మాదారపు రఘు, ప్రచార కార్యదర్శిగా మాదారపు ఎనోష్, ప్రధాన కార్యదర్శిగా మంద అనిల్, కార్యదర్శిగా కుక్కల రాజు, మంద చిన్న అఖిల్, కోశాధికారిగా అజయ్, కార్యదర్శిగా మేడం రాజులు ఎన్నికయ్యారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కళాశాలలో కాళోజి జయంతి

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

ప్రజాకవి కాళోజి రామారావు జయంతిని పురస్కరించుకొని గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈమేరకు విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ ఆర్ పరుశురాములు మాట్లాడుతూ కాళోజి తన రచనల ద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాలకు ఊపిరి పోసారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ సిహెచ్ చిట్టిబాబు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సీతానాగారంలో.....

మండలంలోని సీతానాగారా ప్రాథమిక పాఠశాలలో కూడా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకను నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం పులి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాళోజి చిత్రాన్ని బ్లాక్‌బోర్డుపై వేసి ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కమల, ఆశ వర్కర్ శ్రీలత, హెల్పర్ వీరమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## వివేకవర్ధినిలో కాళోజీ జయంతి

*కేసముద్రం,సెప్టెంబర్ 9, ప్రభాతవా*

క్తాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం కేసముద్రం



శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కాళోజీ కవిత్వం,ఆయన సాహిత్య స్ఫూర్తి, సమాజంపై చూపిన ప్రభావం గురించి వివరించారు. ఖినా గొడవఖి పేరుతో సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా స్పందించిన వ్యక్తి కాళోజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంపౌండ్‌లో సైడ్ డ్రెయిన్..!

*గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

పాఠశాల ప్రాంగణంలో తరగతి గదుల పక్కనే సైడ్ డ్రెయిన్ ఉన్న పరిస్థితి మండలంలోని మచ్చర్ల గ్రామంలో నెలకొని ఉంది. మచ్చర్ల ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఒక పక్క ఉన్నత



పాఠశాల, మరో పక్క ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రధాన రహదారి వెంబడి ప్రాథమిక పాఠశాల తరగతి గదులు ఉన్నాయి. రోడ్డు వెంట పాఠశాలకు చెందిన కాంపౌండ్‌వాల్ కూడా నిర్మించారు. అయితే తరగతి గదులకు, కాంపౌండ్ వాల్‌కు మధ్య సైడ్ డ్రైయిన్ నిర్మించి ఉన్న పరిస్థితి విస్మయాన్ని కలిగిస్తున్నది. కాంపౌండ్‌వాల్ నిర్మాణం తర్వాతనే సైడ్ నిర్మాణం జరిగినట్లు స్థానికులు చెపుతుండగా స్కూల్ ప్రాంగణంలో అదికూడా కాంపౌండ్‌వాల్ లోపలి వైపు సైడ్‌డ్రెయిన్ నిర్మాణాన్ని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఎలా చేపట్టారన్నది ప్రశ్నార్థకంగా ఉంది. చిన్న పిల్లలు విద్యనభ్యసించే ప్రాథమిక పాఠశాల తరగతి గదులకు అతి సమీపంలో ఈ సైడ్ డ్రెయిన్ ఉండడం వల్ల విద్యార్థులకు అరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తే పరిస్థితి లేకపోలేదు. పాఠశాలలను సందర్శించే అధికారులు కూడా దీని గురించి పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం! ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిక కార్యక్రమంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఏవం హరిత విద్యాలయ కార్యక్రమంలోనైనా అధికారులు మచ్చర్ల స్కూల్ కాంపౌండ్‌లో ఉన్న సైడ్ డ్రెయిన్ పరిస్థితిపై ధృష్టి సారిస్తారని ఆశిద్దాం.

# అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

**- లబ్ధిదారులకు దశలవారీగా నగదు జమకావాలి**

**- మండలస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మండలస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని అంశాలలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోని జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామీణఉపాధి హామీ పథకం పనులు, కొత్త అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపైన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా మంగళవారం కాన్ఫరెన్స్ హల్‌లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ మంజూరైన, ఇంకా నిర్మాణం ప్రారంభం కానీ ఇళ్లకు సంబందించి గ్రౌండింగ్ ప్రక్రియ



వేగవంతం కావాలన్నారు. అలాగే వివిధ దశల్లో నిర్మాణం పూర్తి అయిన ఇళ్ల వివరాలను ఆన్లైన్‌లో తొందరగా నమోదుచేసి లబ్ధిదారులకు నగదు అందేలా ఎంపీడీఓలు కృషి చేయాలన్నారు. వారం వారం మండలాల్లో ఇందిరమ్మ కమిటీ సమావేశాలు జరగాలని, ఎప్పటికప్పుడు ఇళ్లనిర్మాణాల పురోగతి మీద, నిర్మాణాలకు కావలిసిన ఇసుక మొరం తదితర అంశాలకు సంబందించిన ధరలమీద రివ్యూ చేయాలన్నారు. కొత్తగా మంజూరైన గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్ నిర్మాణాలకు మంజూరు ఇవ్వడం జరిగిందని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులకి సంబందించిన కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అంశాలలో జిల్లా ముందంజ లో ఉండే విధంగా ఎంపీడీఓలు క్రిందిస్థాయి సిబ్బందితో సమావేశం పెట్టుకొని పురోగతి సాధించేలా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఉపయోగపడే పనులను చేపట్టలన్నారు. టాస్‌లో భాగంగా మధ్యలో చదువుమానేసిన వారిని పదవ తరగత, ఇంటర్ పరీక్ష రాసేందుకు ఆన్లైన్‌ల్లో దరఖాస్తు చేపించాలన్నారు. మహిళా సంఘాల రుణాలకు సంబందించి కలెక్టర్ మాట్లాడుతూ. రుణ మంజూరు లక్ష్యంచేరేలా ఏపీఎం, సిసిలు కృషి చేయాలన్నారు. అలాగే రుణాలను రికవరీ చేసే విషయంలో ఏపీఎంలు మరింత దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్‌కి సంబందించి రెండవ జతను త్వరగా కుట్టి విద్యార్థులకు పంపిణి కావాలన్నారు. వనిత టీ స్టాల్ బ్రాండ్ నాణ్యత, రుచిని కాపాడే విధంగా మరిన్ని ఏర్పాటు కి జిల్లా లో చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఎఫ్‌బీఎస్ పథకం కు అర్హులైన వారిని గుర్తించాలన్నారు. సమీక్షలో డి ఆర్‌డిఓ, డీపీవో, జడ్పీ డిప్యూటీ సీఈఓ, డిడబ్ల్యూఓ, హౌసింగ్ డిడి, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీఓలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చైతన్య దివిటీ కాళోజీ

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**



తెలంగాణ చైతన్య దివిటీ కాళోజీ నారాయణరావు అని ఆచార్య సుంకరిజ్యోతి అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని ఆర్ట్స్ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ భాషా దినోత్సవం, కాళోజీ జయంతిని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ కృషి తెలంగాణ సాహిత్య సామాజికరంగాల్లో ఒక బలమైన ముద్ర అని ఆయన గొడవ అంతా తెలంగాణ గొడవ అని ఆమె అన్నారు. అనంతరం డా. చింతం ప్రవీణ్‌కుమార్ డా. మంథని శంకరయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్, డా. ఎం. చందర్, డా. రమాదేవి, డా. నహేదా పర్వీన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**- దిక్కార స్వరం కాళోజి..: కేయూ వీసీ**

"ధిక్కార స్వరంకాళోజి, ఆశయాలు సదా ఆచరణీయమే," అని కేయూ వీసీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు 111వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటితరం వారికి ఆయన రచనలు, సాహిత్యం, కవిత్వం గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధ్యక్షత వహించి మాట్లాడుతూ "కాళోజి రచనలు నా గొడవ వంటి రచనలు ప్రజల్లో స్ఫూర్తిని నింపాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. లింగయ్య, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్లతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేయూ ఇన్‌స్టంట్ పరీక్షా ఫలితాలు విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :**



ఈనెల 2వ తేదిన నిర్వహించిన కేయూ డిగ్రీ అరవ సెమిస్టర్ ఇన్స్టెంట్ పలితాలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి విడుదల చేశారు. మొత్తం అన్ని డిగ్రీ విభాగాల్లో 83 శాతం ఉత్తీర్ణత సాదించినట్టు, ఫలితాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చు అని పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ పి. వెంకటయ్య, డాక్టర్ ఎం. తిరుమలదేవితో పాటు దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ చిర్రారాజు పాల్గొన్నారు.

## పేటెంట్‌ల నమోదు విషయంలో కేయూ ముందుండాలి

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**

పేటెంట్‌ల నమోదు విషయంలో కాకతీయ యూనివర్సిటీ ముందుండాలి" అని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనంలోని సెనెట్‌హాల్‌లో మినిస్ట్రీ అఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ, గవర్నమెంట్ అఫ్ ఇండియా వారి డిపార్టుమెంటు అఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ, తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ అఫ్ సైన్సు అండ్ నిర్వహించిన ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్)పై రెండవ అవగాహన సమ్మేళనం"లో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పేటెంట్‌లు, మేధోసంపత్తి హక్కుల నమోదు విషయంలో కాకతీయ యూనివర్సిటీ దేశంలో అగ్రగామిగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఐపీఆర్ సెల్ నోడల్ ఆఫీసర్ ఆచార్య ఎన్. ప్రసాద్ అధ్యక్షత వహించారు. హైదరాబాద్ ఐ.ఐ.సి.టి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సంజీబ్ కే. ఆర్. పాల్ మాట్లాడుతూ ఆవిష్కరణల ప్రయాణం వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.



## కేయూ ఎల్‌ఎల్‌బి పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**

సెప్టెంబర్ 12వ తేది (శుక్రవారం) జరుగవలసిన కాకతీయ విశ్వవిద్యాలయ ఎల్. ఎల్. బి. (మూడు సంవత్సరాల) రెండవ సెమిస్టర్ మూడవ పేపర్ సెప్టెంబర్ 15 (సోమవారం) కు అదేవిధంగా, సెప్టెంబర్ 12వ తేది (శుక్రవారం) జరుగవలసిన కాకతీయ విశ్వవిద్యాలయ ఎల్. ఎల్. బి. (ఐదు సంవత్సరాల) అరవ సెమిస్టర్ మూడవ పేపర్ సెప్టెంబర్ 15 (సోమవారం) కు వాయిదా వేసినట్టు, మిగితా పరిక్షలు టైం టేబుల్ ప్రకారం జరుగుతాయి, పరిక్షా కేంద్రాలు, పరిక్షా సమయాలలో ఎటువంటి మార్పులు లేవు అని తెలియచేస్తూ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ప్రజాకవి జయంతి వేడుకలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో శ్రీవాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరిండెంట్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎంఈవో బైరి సరళ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి ఒక మొక్కను నాటారు. దీంతో పాటు అమీనాబాద్ మోడల్ పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికల గురుకులం, ఉప్పరపల్లి పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు.

**-నాయకపోడు పాఠశాలలో....**

కాగా పాపయ్యపేట గ్రామ సమీపంలోని నాయకపోడు ప్రాథమిక పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం బొమ్మెర సతీష్ ఆధ్వర్యంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. తెలుగు బాషా ఉన్నతికి కాళోజి ఎలా కృషి చేశాడో వారు స్మరించుకొని కొనియాడారు. కాళోజిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జాటోతు పద్మ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం
మహబూబాబాద్ జిల్లా : మరిపేడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి
ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

### ఆత్మహత్యకు కారణమైన నాయకులను

# అధికారులను తక్షణమే శిక్షించాలి

**అధికారులను తక్షణమే శిక్షించాలి**

**నల్లబెల్లి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తున్న మహిళ ఆత్మహత్యయత్నానికి కారణమైన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను సంబంధిత శాఖ అధికారులను తక్షణమే శిక్షి ంచాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోత్ సారంగపాణి అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి.జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది సప్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మార్చుకొని అక్రమ పనుల కోసం అధికారులను వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తున్న వాంకుడోత్ కల్పన అనే గిరిజన మహిళా ఉద్యోగిని అధికారితోపాటు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు తరచూ తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో ఆ ఇబ్బందులను తట్టుకోలేక కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. ఓ గిరిజన మహిళా ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయమన్నారు. జూనియర్ అసిస్టెంట్ కల్పనా ఆత్మహత్యకు పాల్పడిన కారణాలను తన సూసైడ్ నోట్లో స్పష్టంగా తెలియజేసినప్పటికీ నిందితుల పైన ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడంతో ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నిందితులుగా ఉన్న అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులను కాపాడుతున్న అధికారులకు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదు



అన్నారు. నల్లబెల్లి తాసిల్దార్ కార్యాలయంలో కిందిస్థాయి ఉద్యోగులను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ అధికారులు ఎందుకు భయపడుతున్నారో చెప్పాలని ఆమె నిలదీశారు. జూనియర్ అసిస్టెంట్ కల్పన తనకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రమాదం ఉందని లైంగికంగా వేధిస్తున్నారని తాసిల్దార్ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఆ తాసిల్దార్ నిరక్ష ్యం వహించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాజీ పడాలని చెప్పడం ఆమెను మానసికంగా కృంగదీసిందన్నారు. తోటి మహిళా ఉద్యోగికి ప్రమాదం ఉందని తెలిసి నిరక్ష ్యం వహించిన తాసిల్దార్ పై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయంలో డ్యూటీలో ఉండగానే ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న తోటి ఉద్యోగిని పట్ల సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఎందుకింత నిరక్ష ్యం వహిస్తున్నారో అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్. మట్టి మాఫియా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల అరాచకాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పోలీసులు బనాయిస్తున్నారని ఆమె దియ్యబట్టారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే మట్టి దందా చేయాలని రెవెన్యూ అధికారులు పోలీసులు అనుమతులు ఇస్తున్నారని ఇదేంటని ప్రశ్నించిన వ్యక్తులపై హుకుం జారీ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. మహిళా ఉద్యోగురాలకు సంబంధించిన కేసును సుమోటోగా స్వీకరించి సంబంధిత నిందితులను కఠినంగా శిక్షి ంచి మహిళా ఉద్యోగికి న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్




చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు. మాజీ వైస్ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా. మాజీ సర్పంచ్లు రాజారాం. అమరేందర్. లావద్య తిరుపతి. మాజీ ఎంపీటీసీ లక్షి ్మ సౌమ్య క్లస్టర్ బాధ్యతలు గంద శ్రీనివాస్ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోన యువరాజ్ మామిండ్ల మోహన్ రెడ్డి జాటోత్ తిరుపతి మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**-బిజెపి ఆధ్వర్యంలో....**

నల్లబెల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వాంకుడోత్ కల్పన ఆత్మహత్యయత్నానికి కారణమైన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వారికి సహకరించిన అధికారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బిజెపి శ్రేణులు ధర్నాతోపాటు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడు మాట్లాడుతూ అధికార అహంకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తే విధంగా అధికారులు వ్యవహరించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రోజురోజుకు ప్రజలతోపాటు అధికారులను భయభ్రాంతులకు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన దుయబెట్టారు. ఒక గిరిజన మహిళ ఉద్యోగి పట్ల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ప్రవర్తించిన తీరు సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రమాదం ఉందని ముందుగానే తాసిల్దార్ కు తెలియజేసిన కల్పన విషయంలో నిరక్ష ్యంగా వ్యవహరించడం పట్ల అధికారుల ఆంతర్యం ఏమిటని ఆయన సూటి ప్రశ్న వేశారు. ప్రతి విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాజీ పడాలని చెప్పడం ఆమెను మానసికంగా కృంగదీసిందని ఆయన వాపోయారు. ఇప్పటికైనా ఈ ఘటనకు పాల్పడిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులను మండల తాసిల్దారు పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో ఎస్ టి మోర్చా జిల్లా నాయకులు బానోతు రమేష్ నాయక్. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు గుగలోత్ తిరుపతి ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఎస్టీ మోర్చా మండల నాయకులు గుగులోతు రాందాస్ భూక్య భీమ్ సింగ్ వెంకన్న కిషన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### యూరియా పంపిణిపై

## అసత్య ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నెక్కొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

యూరియా పంపిణిపై బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు, అవగాహన రాహిత్య ఆరోపణలు చేయడం సరికాదని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ఆరోపించారు. మంగళవారం నెక్కొండ మార్కెట్లో లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడి ఒక రైతు చనిపోతే అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గారు సినిమా టాకీస్ లో క్యూ లైన్ లో నిలబడి చనిపోతే సినిమా వాళ్లు బాధ్యులు అవుతారా అని రైతులను హేళన చేసి మాట్లాడిన బిఆర్ఎస్ మంత్రి అట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మర్చిపోయిన రైతులు మాత్రం మర్చిపోలేదన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో తన ఉనికిని కోల్పోతున్నమని గ్రహించి చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు రైతుల గురించి మాట్లాడడం తన ఉనికిని కాపాడుకోవడానికి అని రైతులు అందరికీ తెలిసిన విషయమే అన్నారు యూరియా కొరత దేశమంతటా బిజెపి



మరియు ఇతర రాష్ట్రాల్లో కూడా కొరత ఉన్న విషయం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి తెలవకపోవడం సిగ్గుచేటు అన్నారు యూరియా కేంద్ర ప్రభుత్వమే అన్ని రాష్ట్రాలకు అందించాలన్నారు అది కూడా తెలియకపోవడం విచారకరమన్నారు గత పది సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వని మీరు ఈరోజు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు కడుతుంటే జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణం చూసి ఓర్వలేక ప్రభుత్వాన్ని ఏ విధంగా బధనం చేయాలని ఉద్దేశంతో యూరియా పై తప్పుడు ప్రచారం చేస్తూ చిల్లర రాజకీయాలు చెయ్యడం సిగ్గుచేటు అన్నారు పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ది అని అన్నారు మీరు ఇలానే మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మిమ్మల్ని ప్రజలే ఉరికిస్తారని తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ ,మార్కెట్ డైరెక్టర్లు కొత్తపెల్లి రత్నం, రావుల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఒర్రె సూరయ్య, చాగంటి నారాయణ, మా శెట్టి యాదగిరి, బోప్పిడి కిషన్ రెడ్డి, అంబటి వీరారెడ్డి, చాగంటి తిరుమల్, బండారి శివకుమార్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడివో డాలెక్కల అరుందతి చిత్రపటానికి పూలమాల వేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో రాజేశ్వర్రావు చిత్రపటానికి పూలమాల వేశారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో తెలంగాణ బాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. తెలంగాణ బాష గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీనివాస్గౌడ్, డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి, సూపరిడెంట్ రవికుమార్, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సుశీల, ఎస్కె అహ్మద్, సంధ్యారాణి, కిరణ్కుమార్, లీలావతి, ఐలయ్య, కండాయిల్రెడ్డి, శత్రజ్ఞ, రేణుకదేవి, నవీన్,బాబు, సతీష్, మల్లయ్య, రాజేందర్, శరత్కుమార్, అనిత, రంజిత్, రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా!

## ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 9

మండలం తిర్మలయాపల్లి, కిష్టాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బల్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసి, 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. అనంతరం కిష్టపురం గ్రామానికి చెందిన గిరి కత్తుల రాములు మృతిచెందగా వారి భౌతిక కాయానికి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దహన సంస్కరణలకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి అనంత ప్రసాద్, సంకినేని నవీన్ కుమార్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి మండల నాయకులు చందు రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు దోకుడు దేవేందర్, గుడి యుగేందర్ రెడ్డి, వశపాక కుమారస్వామి, వశపాక మారయ్య,వశపాక చిన్న యాకయ్య, దొంతరబోయిన అంజయ్య, రాజయ్య, రామాంజము, రామదాసు, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



వలిగొండ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై యుగంధర్ గౌడ్ అన్నారు. మంగళవారం రెడ్ల రేపాక గ్రామంలో యువకులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల, దేవాలయాల వద్ద, ప్రజలు సంచరించే ప్రదేశాలలో ధూమపానం, మద్య పానం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని, బడి గుడి తో సమానమని, బడిలో మద్యం సేవించి నట్లయితే అంత పెద్ద నష్టం ఏదీ ఉండదని, తమ పిల్లల భవిష్యత్తును మీరే నాశనం చేస్తున్నారని, అలాంటి పనులు చేయకుండా చూడాలని, చేసేవారిని బెదిరించాలని, అంతేకాకుండా 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## ప్రజల బాధలే కాళోజీ గొడవ

### కాళోజీ తెలంగాణ ధిక్కార స్వరం

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ దాస్యం వినయ్ భాస్కర్

సెప్టెంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మంగళవారం రోజున కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఘనంగా నిర్వహించారు.కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర, ఆయన తెలుగు ప్రాముఖ్యతను వివరించిన తీరు అమోఘమని, ఆయన తెలుగు భాషకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచారని కొనియాడారు తుది శ్వాస వరకు కూడా సమాజ శ్రేయస్సు కోసం తెలంగాణ స్వరాష్ట్ర కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. కాళోజీ నారాయణరావు పేరిట విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాళోజీ విజ్ఞాన కేంద్రం నిర్మిస్తామంటే 300 గజాల స్థలం కూడా ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ గారి నాయకత్వంలో పెద్ద ఎత్తున కాళోజీ కళా క్షేత్రం



నిర్మించామని అన్నారు. తెలంగాణ ఏర్పాటు సహా ప్రజల బాధలను కాళోజీ నా గొడవ పుస్తకం కవితల రూపంలో తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడుతల సారంగపాణి, మేకల బాబు రావు, తండమళ్ళ వేణు, హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్, డివిజన్ అధ్యక్షులు కోటేశ్వర్ రావు, దువ్వ కనకరాజు, పున్నం చందర్, పులి విక్రమ్, నాయకులు రవీందర్రావు, నార్లగిరి రమేష్, రమేష్, నయీముద్దీన్, జానకి రాములు, దూలం వెంకన్న, శ్రీధర్ రావు, మహేష్, రఘు, శ్రీధర్, మాటిక రాజు, రాజ్ కుమార్, రామ్మూర్తి, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, ఆర్ కే నరేంద్ర, సృజన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

వలిగొండ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :



మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. అండర్ 17 ఖో ఖో పోటీల్లో బాలికలు మొదటి బహుమతి, అండర్ 17 ఖో ఖో పోటీల్లో బాలురు మొదటి బహుమతి, అండర్ 17 వాలీబాల్ పోటీల్లో బాలికలు మొదటి బహుమతి, అండర్ 17 కబడ్డీ పోటీలో బాలురు ద్వితీయ బహుమతి, అండర్ 14 ఖో ఖో పోటీల్లో బాలికలు ద్వితీయ బహుమతి, రన్నింగ్ 100, 200 పోటీల్లో ఏ లోకేష్ ప్రథమ బహుమతి, ఆర్ మైథిలి 100 మీటర్ రన్నింగ్ పోటీలో ద్వితీయ బహుమతి సాధించగా మంగళవారం ఎంఈఓ భాస్కర్ బహుమతులను అందజేశారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులను ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి

సెప్టెంబర్ 9 కాజిపేట్ మండల్(ప్రభాత వార్త)

జి.డబ్ల్యూ.ఎం.సి 63వ డివిజన్ లోని వెజిటేబుల్ మార్కెట్ మటన్ షాప్ వీధిలో సిసి రోడ్డును కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దాదాపుగా డివిజన్లో ఉన్న అన్ని సమస్యలను అడగగానే అభివృద్ధి పనులకు మాకు అండగా తోడుగా ముందుకు నడిపిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నదునూరి.కుమార్ స్వామి, క్రాంతి భరత్



రాజ్,మొహమ్మద్.బిలాల్,నదునూరి. తిరుపతి,సలీం,మహబూబ్ బాషా,ఇబ్రహీం,సలీం, అబ్దుల్పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

భువనగిరి సెప్టెంబర్ 9 ప్రభాతవార్తతెలంగాణ



ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సాహిత్యం, తెలంగాణ ఆత్మను కాపాడటంలో కాళోజీ పోషించిన కీలక పాత్రను స్మరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్యామ్ సుందర్, డి సెక్షన్స్ సూపరింటెండెంట్ బ్రహ్మయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

గుండాల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్తతెలంగాణ

మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో మంగళవారం ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కంబాలపల్లి రమేష్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ భాషా, సాహిత్యాలకు ప్రతీక. ఆయన కవిత్వం సామాజిక చైతన్యానికి దారితీసిందన్నారు.ఆయన అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. తెలుగు భాషా ఉపాధ్యాయులు మహేశ్వరీ, మహేష్, కవితతో పాటు ఉపాధ్యాయులు పృథ్వీ, జోగు సోమయ్య, బైబిజాన్, రాజేందర్, దశరథ పాల్గొన్నారు. విద్యార్థులు కాళోజీ సాహిత్యంపై పాటలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని ఆకట్టుకున్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన భూషి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కెవిఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కావటి స్వామి యాదవ్, ఎర్ర లింగారెడ్డి, యాదవ్ సంఘం అధ్యక్షులు దుర్గం యాదమల్లు, ఎడ్ల యాదిరెడ్డి, ఎడ్ల మల్లెపువ్వు రెడ్డి, ఇంజమూరి బిక్షపతి, మల్లెపల్లి శంకర్, ఎడ్ల కాడి కాశి, దుర్గం ఐలుమల్లు, ఎడ్ల కృష్ణారెడ్డి, బోయిని ఉపేందర్, భూషి మహేష్, భూషి శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.